


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 84 | కర్నూలు | గురువారం 17 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# రాష్ట్రాన్ని నిలబెట్టండి..దేశం నిలబడుతుంది

**ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి**
**గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప**
**అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం**
**అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**



అమరావతి,ఏప్రిల్16(శ్రీచక్ర) రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.




## అమరావతిలో సచివాలయ నిర్మాణం

### టెండర్లను ఖరారు చేసిన సిఆర్‌డిఎ

అమరావతి,ఏప్రిల్16(శ్రీచక్ర ): రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లను జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు -టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ల షెడ్యూల్‌లో పేర్కొంది.రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు-, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు- రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు- మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

## రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

అమరావతి, ఏప్రిల్ 16(శ్రీచక్ర) : రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం (ంఖ ఉ సీలబి) నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో



నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది. ఈ టెండర్ రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు.ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

## సుప్రీం తదుపరి సిజెగా జస్టిస్ బిఆర్ గవాయ్

### సిఫారసు చేసిన కొలీజియం



న్యూఢిల్లీ,ఏప్రిల్16((శ్రీచక్ర) : భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.


## రాజ్యసభ స్థానానికి సీఈసీ నోటిఫికేషన్.. షెడ్యూల్ ఇదే..

**షెడ్యూల్ ఇదే..**
**ఈ నెల 22 నుండి 29 వరకు నామినేషన్ల స్వీకరణ**
**ఈ నెల 30న నామినేషన్ల పరిశీలన**
**మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు**
**మే 9న రాజ్యసభ స్థానానికి ఎన్నిక, ఫలితాలు**

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారానికి దూరం కావడంతో పలువురు కీలక నేతలు తమ పదవులకే కాకుండా.. పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామాలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని స్పష్టం చేశారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని, భవిష్యత్తులో వ్యవసాయం చేసుకుంటానంటూ ఆయన వెల్లడించారు.2019 పార్టీ ఎన్నికల్లో గెలుపుతోపాటు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసే వరకు తెరచాటు యంత్రంగా పనిచేశారు విజయసాయిరెడ్డి. అయితే, జగన్ అధికారం చేపట్టిన అనంతరం క్రమక్రమంగా విజయసాయిరెడ్డి పాత్ర కనుమరుగవుతూ వచ్చింది. ప్రాధాన్యత లేని పదవులు ఇవ్వడంతో 11 సీట్లకు పరిమితం కావడంతో ఎంపీ పదవీతోపాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.





## సింహాచలానికి సీఎం చంద్రబాబు వచ్చేది ఆ రోజే: మంత్రి ఆనం..



విశాఖపట్నం(శ్రీచక్ర) : సింహాచలం దేవాలయంలో ఏప్రిల్ 30న చందనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా రానున్నట్లు ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాలను పట్టించుకోలేదని, చందనోత్సవానికి ఈసారి చిన్న పొరపాటు కూడా జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవం ఏర్పాట్లపై ముగ్గురు మంత్రులు, అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. “ ఏప్రిల్ 30న జరగనున్న చందనోత్సవానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఆయన పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. చందనోత్సవాన్ని ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించబోతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లో దర్శనం కల్పిస్తాం.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులు 30 శాతం పెరిగారు. చాలా వాటిని రాష్ట్ర పండగలుగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో చాలా తప్పిదాలు జరిగాయి. ఆలయాల అంతరాలయంలోకి వెళ్లి మరీ కొంతమంది వీడియోలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. ఇలా అంతరాలయంలో వీడియోలు తీయటం చాలా అరిష్టం. ఇలాంటి చేష్టలు వైసీపీ వాళ్లకే చెల్లుతాయి.

## ముందే వస్తున్నా.. సిట్‌కు విజయసాయి సమాచారం

అమరావతి, ఏప్రిల్ 16(శ్రీచక్ర) : మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి రేపు (గురువారం) ఉదయం 10 గంటలకు ఏపీ సిట్ (ంఖ ాఎ)ముందు విచారణకు హాజరుకాబోతున్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఆయన సమాచారం అందించారు. విజయసాయిని తొలుత ఈ నెల 18న విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ఉండటంతో 17వ తేదీన విచారణకు వస్తున్నానని సిట్‌కు మాజీ ఎంపీ సమాచారం పంపారు. దీంతో 17వ తేదీన విచారణకు రావాలని, తాము రెడీ అంటూ విజయసాయికి సమాచారం పంపారు సిట్ అధికారులు.మద్యం కుంభకోణం కేసులో ఏపీ సిట్ అధికారులు వేగం పెంచారు. ఈ కేసులో విచారణకు రావాల్సిందిగా నిన్న (మంగళవారం) విజయసాయికి సిట్ నోటీసులు ఇచ్చింది. దీనిపై స్పందించిన మాజీ ఎంపీ ముందగానే నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటంతో 17నే వస్తానని సిట్ అధికారులకు సమాచారం పంపగా.. అందుకు తాము రెడీ అంటూ సిట్ స్పష్టం చేసింది. గతంలో కాకినాడ సీపోర్టు, కాకినాడ సెజ్ వ్యవహారంలో ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసులో విజయసాయిరెడ్డిని విజయవాడ సీఐడీ కార్యాలయానికి పిలిపించారు.



# సంపాదకీయం

## ట్రంప్..తిరోగమనం...

ఏది ఏమైనప్పటికీ తమ దేశం నుంచి అధిక సుంకాలను వసూలు చేస్తున్న ప్రపంచ దేశాల నుంచి అదే స్థాయిలో టారిఫ్‌లను వసూలు చేస్తామని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మడమ తిప్పుతున్నారు. ట్రంప్ టారిఫ్‌లు కేవలం ఆర్థిక సమస్యలతోనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్ వంటి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ఈ సుంకాల బారిన పడ్డాయి. ఈ దేశాలు ట్రంప్ చర్యలకు ప్రతీకార చర్యలుగా అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి వాణిజ్య యుద్ధాలకు దారితీసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని అంటున్నారుతొలుత ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రావాల్సిన ప్రతీకార సుంకాల ఆదేశాలను 90 రోజులపాటు నిలిపివేశారు. ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి 20 సెక్టార్ల ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాలను గమనిస్తే విషయం ఇట్టే అర్థమవుతున్నదివాస్తవానికి ఇతర దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై భారీ టారిఫ్‌లను విధించడం వల్ల తమ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోళ్లు పుంజుకుంటాయని ట్రంప్ భావించారు. అలాగే, అమెరికాలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు పుట్టుకొచ్చి, తమ పౌరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనేది ట్రంప్ ఆలోచన. అందుకే ముందూవెనకా ఆలోచించకుండా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించేశారు. ఈ క్రమంలోనే చైనాపైనా టారిఫ్‌లు వేశారు.ట్రంప్ దెబ్బకు ఇతర దేశాలన్నీ కాళ్లబేరానికి వస్తే, చైనా మాత్రం అమెరికా అధ్యక్షుడికి దీటుగా బదులిస్తూ రావడం, దీంతో ఆ దేశంపై అమెరికా మరింత పెద్ద మొత్తంలో సుంకాలు ప్రకటిస్తూ రావడం చకచకా జరిగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్ విధానంతో అనేక దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నారు. ఈ చర్యలు అమెరికన్ ఉద్యోగాలను, స్థానిక పరిశ్రమలను కాపాడతాయని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, ఇవి గ్లోబలైజేషన్ యుగానికి ముగింపు పలుకుతున్నాయని పలు దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టారిఫ్‌లు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ, దేశాలను స్థానిక ఉత్పత్తులపై ఆధారపడేలా మార్చుతున్నాయి.1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రారంభమైన గ్లోబలైజేషన్ యుగం ఇప్పుడు ముగిసినట్లేనని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనేక దేశాలను తమ దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, అమెరికా కూడా తన స్థానిక వనరులపై ఆధారపడే అవసరం ఏర్పడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, భారత్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తమ ఆర్థిక విధానాలను సవరించుకుంటున్నాయి.ట్రంప్ తన టారిఫ్ విధానాన్ని సమర్థిస్తూ, అమెరికన్ పౌరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాపాడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తుల ఆధిపత్యాన్ని తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఈ చర్యలు అమెరికన్ వినియోగదారులకు వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తాయని, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తాయని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ విడిభాగాలపై విధించిన సుంకాలు అమెరికన్ కంపెనీల ఉత్పత్తి ఖర్చులను పెంచుతున్నాయి.రెండు దేశాల మధ్య జరిగిన సుంకాల యుద్ధం పర్యవసానంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితుల వల్ల మదుపరుల కోట్లాది సంపద ఆవిరైపోయింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఆర్థికమాంద్యం ఛాయలు కనిపించాయి. ట్రంప్ వైఖరిపై ఆయన మద్దతుదారులే బహిరంగంగా పెదవి విరిచారు. దీనికి యావత్ ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది. ఇంతా జరిగిన తర్వాత ట్రంప్‌కు తత్వం బోధపడినట్టు అర్థమవుతున్నది.ప్రపంచ దేశాలు ముఖ్యంగా చైనాతో పంతానికిపోతే అమెరికాకే నష్టమన్న విషయాన్ని ట్రంప్ గ్రహించినట్టు తెలుస్తున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల విషయంలో అమెరికాకు చైనా అతిపెద్ద సరఫరదారుగా ఉంది. గత ఏడాది లెక్కల ప్రకారం చైనా 88 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను, కంప్యూటర్లను అమెరికాకు ఎగుమతి చేసింది. అమెరికన్లు ఉపయోగించే ప్రతి 10 స్మార్ట్‌ఫోన్లలో నాలుగు, అలాగే ప్రతి మూడు కంప్యూటర్లలో ఒకటి చైనాలో ఉత్పత్తి అయిందే.చైనాలోనే సుమారు 80 శాతం ఐఫోన్లు ఉత్పత్తవుతున్నాయి. వీటిలో 58 శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. దాదాపు 8 బిలియన్ డాలర్ల విలువైన ప్లాస్టిక్ కుర్చీలను చైనా నుంచే అమెరికా దిగుమతి చేసుకుంది.

# నేడు ఇటు గొల్లపాలెం-అటు కొంగోడు శ్రీధనమ్మ తల్లుల తీర్థం

**రెండు మండలాల సరిహద్దుల్లో భారీ ఏర్పాట్లు**
**గొల్లపాలెం ,కరప పోలీసులు భారీ బందోబస్తు.సిఐ కృష్ణ చైతన్య ఏర్పాట్లు పరిశీలన**
**ట్రాఫిక్ మళ్ళింపుపై దిశానిర్దేశం**







కాజులూరు, ఏప్రిల్ 16 ( శ్రీచక్ర)కాకినాడ- కోటిపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఇటు గొల్లపాలెం -ఆటు కొంగోడు ధనమ్మల తల్లుల తీర్థం గురువారం వేలాదిమంది భక్తుల నడుమ అత్యంత వైభవంగా జరగనుంది.కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెంలో సుమారు 265సంవత్సరాలు చరిత్ర కలిగిన అతి పురాతమైన కొయ్య విగ్రహంతో కొలువై దర్శనం కానున్న ధనమ్మ తల్లి మహిమగల దేవతగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా నిత్యం కొలవబడుతున్న శ్రీ ధనమ్మ తల్లి అమ్మవారి జాతర బుధవారం రాత్రి అత్యంత వైభవపేతంగా జరిగింది . గురువారం ఇక్కడ జరిగే శ్రీధనమ్మ తల్లి తీర్థ మహోత్సవములకు అన్ని సౌకర్యాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు . అలాగే అటు కరప మండలం కొంగోడు గ్రామ ప్రజల ఇలవేల్పు అయిన ధనమ్మ తల్లి తీర్థం కూడా ఇదే రోజు ఇక్కడ జరగడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఇక్కడ తీర్థానికి ఒక ప్రత్యేకత ఏర్పడింది. ఈ ఇద్దరు ధనమ్మ తల్లిల తీర్థానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి వేలాది ముందు భక్తులు తండోపతండాలుగా రావడం ఆది నుండి ఆనవాయితీగా జరుగుతుంది. కోటిపల్లి-కాకినాడ ప్రధాన రహదారిని ఆనుకొని రెండు ఆలయాలు సైడ్ బై సైడ్ ఉండటం ఇటు గొల్లపాలెం అటు కరప మండలాల సరిహద్దుల్లో వేంచేసియున్న ఆలయాలలో అమ్మవార్లకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతినిత్యం ఇక్కడ వేలాది వాహనాలు వెళుతూ వస్తూ ఉండటంతో ఇక్కడ ఆగకుండా ఏవాహనం వెళ్లడం లేదంటే ఇక్కడ ధనమ్మ తల్లులపై ప్రజలకు ఏస్థాయిలో నమ్మకం ఉందని ఉందో అర్థం చేసుకోవచ్చు. అటు ఇటు వెళ్లే బస్సులు కూడా ఇక్కడ ఆగి తీరాల్సిందే. అలాగే తీర్థంలో జెయింట్ వీల్ నుండి రకరక విన్యాసాలు గొల్పే వివిధ ఆటపాటలతో తీర్థం అత్యంత వైభవంగా జరగనుంది. అయితే గతానికి భిన్నంగా ఇక్కడ ఆలయాలకు ఇరువైపుల ప్రధాన రహదారికి ఇరువైపులా మెరి మెట్లు గొలుపేవిద్యుత్ దీపాలంకరణ ఈసారి ప్రత్యేకత సంతరించుకొనుంది. ఇది ఇలా ఉండగా ఇటు గొల్లపాలెం ఆటు కొంగోడు గ్రామాల్లో ప్రతి ఇంట బంధువులతో సందడే సందడే. ట్రాఫిక్ మళ్లింపు-ఏర్పాట్లు సమిక్షించిన సిఐ కృష్ణ చైతన్య.గురువారం జరగనున్న ఇక్కడ ధనమ్మ తల్లుల తీర్థ మహోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లించే ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కాకినాడ రూరల్ కృష్ణ చైతన్య బుధవారం ఏర్పాటలను దగ్గరుండి సమిక్షించారు. ఈ సందర్భంగా గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ కరప, గొల్లపాలెం , పోలీస్ స్టేషన్లో సిబ్బందితోపాటు మరో 40 మంది పోలీస్ సిబ్బంది ఈ తీర్థ మహోత్సవాలకు బందోబస్తులో పాల్గొననున్నట్లు తెలిపారు.అలాగే ట్రాఫిక్ విషయంలో ద్రాక్షారామం నుంచి వచ్చే భారీ వాహనాలను యండమూరు సత్రం నుండి యండమూరు మీదుగా వేళంగి కాకినాడ -రామచంద్రపురం ప్రధాను రహదారిలోవెళ్లాలని, అలాగే కాకినాడ నుంచి వచ్చే భారీ వాహనాలు పెనుగుదురు వంతెన నుండి కరప మీదుగా వెళ్లాలని వాహనదారులకు సూచించారు. అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యార్ధం ఆర్టీసీ బస్సులు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ మీదుగా కొంగోడు గ్రామం మీదుగా మళ్లించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. తీర్థానికి వచ్చే భక్తులకు అయితే మాత్రం వాహనాలు శెలపాక సెంటర్ వద్ద నిలిపివేయడం జరుగుతుందని ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు.

# ఏపీకి గేమ్ ఛేంజర్ గా టీసీఎస్

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మారబోతుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందా అనే చర్చలు మొదలయ్యాయి.ఇది నిజంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ చర్యతో ఏపీ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ అవుతుందా అనే చర్చలు మొదలయ్యాయివిశాఖపట్నంని ప్రధాన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీసీఎస్ కు భూమిని కేటాయించింది. ఐటీ మంత్రి నారా లోకేష్ 2024 అక్టోబర్‌లో ముంబైలోని టాటా ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు టీసీఎస్‌కి ఈ ప్రతిపాదనను మొదటగా వినిపించారు. తమ తదుపరి భారీ అభివృద్ధి కేంద్రం కోసం ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని టెక్ దిగ్గజాన్ని కోరారు.ఆ తర్వాత నెలల్లో, ఏపీ ప్రభుత్వం టీసీఎస్‌తో నిరంతరం చర్చలు జరిపింది. చివరికి సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ చర్య ద్వారా పరిశ్రమకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉన్నత స్థాయి సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పోటీతత్వంతో ఉందని చాటి చెప్పాలని చూస్తోంది. ఈ నిర్ణయం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాటా మోటార్స్‌కు సనంద్‌లో 99 పైసలకు భూమిని కేటాయించిన పారిశ్రామిక వ్యూహంతో పోల్చి చూస్తున్నారు. ఈ చర్య రాష్ట్ర ఆటోమోటివ్ రంగాన్ని ప్రోత్సహించిందని అందరూ అంటారు. ఇప్పుడు ఏపీ కూడా అదే బాటలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది"ఐటీ రంగానికి ఇది మా సనంద్ క్షణం" అని ప్రభుత్వ అధికారి అన్నారు. "ప్రతి టెక్ కంపెనీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో కార్యకలాపాల స్థాయికి సంబంధించి టీసీఎస్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, ఈ చర్యతో విశాఖ ఐటీ రంగంలో భారీ మార్పులు వస్తాయని అందరూ భావిస్తున్నారు. అప్పట్లో గుజరాత్‌లో నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధికి దోహదపడింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే తరహాలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం విశాఖపట్నానికి ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇది విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది.విశాఖపట్నాన్ని ప్రధాన ఐటీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర టెక్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది చూడాలి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది.99 పైసలకే భూమి కేటాయించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. పరిశ్రమలకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందా అనేది చూడాలి. తెలంగాణ ప్రభుత్వం సైబర్ టవర్స్ వంటి భారీ ప్రాజెక్టులతో ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ ప్రభుత్వం టీసీఎస్ కు భూమి కేటాయించడం ద్వారా తెలంగాణకు గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అవుతుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు విశాఖపట్నం ఐటీ రంగానికి ఒక కొత్త దిశను చూపుతున్నాయి.

# 6వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డా.అరవింద్ పనగారియా బృందానికి స్వాగతం పలికిన మంత్రి పయ్యావుల కేశవ్



విజయవాడ,ఆంధ్రప్రదేశ్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేసిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనగారియా కి గన్నవరం విమానాశ్రమంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సాదర స్వాగతం పలికారు. మన రాష్ట్రానికి విచ్చేసిన ఆర్థిక సంఘం బృందంలో ఛైర్మన్తో పాటు 16వ ఆర్థిక సంఘం సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా ఉన్నారు.రాష్ట్రంలో రెండు రోజులపర్యటనలో భాగంగా తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో జరిగే ప్రత్యేక సమావేశ కార్యక్రమాల్లో 16వ ఆర్థికసంఘంతో కలిసి రాష్ట్రప్రభుత్వం పలు ఆర్థిక అంశాలపై చర్చించనుంది. రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన సాయం వంటి కీలకమైన ఆర్థిక, ప్రణాళిక అంశాలపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 16వ ఆర్థిక సంఘం ముఖ్య అధికారులకు వివరించనున్నారు. 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు స్వాగతం పలికిన వారిలో ఆర్థికమంత్రితోపాటు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, సంబంధిత శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల ఏప్రిల్ 17న (నేడు) రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రాక

తిరుపతి,ఈ నెల ఏప్రిల్ 17న రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రానుందని, విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ డా.అరవింద్ పనగారియా గారు, వారితో పాటు 15 మంది సభ్యులతో కూడిన 16వ ఆర్థిక కమిషన్ ఏప్రిల్ 17 న ఉదయం విజయవాడ నుండి బయలుదేరి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 11.30 గంటలకు తాజ్ హోటల్ చేరుకొని మధ్యాహ్నం భోజన అనంతరం తాజ్ హోటల్ నుండి 2 గం.లకు బయల్దేరి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3.15 గంటల వరకు గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్బన్ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైతారని, సాయంత్రం 4 గం.ల నుండి 4.45 గం.ల వరకు వాణిజ్య మరియు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం తాజ్ హోటల్ చేరుకుని

**16 వ ఫైనాన్స్ కమిషన్ తిరుపతి జిల్లా పర్యటన విధులు కేటాయించబడిన అధికారులు ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలి:**
**జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**

స్వల్ప విశ్రాంతి అనంతరం తిరుమలకు బయల్దేరి రాత్రి 7.30 గ.లకు అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 18 వ తేదీన ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం ఉదయం 5.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లి అక్కడ అల్పాహారం అనంతరం 9గం.లకు ఢిల్లీ కి తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న విమానాశ్రయానికి చేరుకునే 16 వ ఆర్థిక కమిషన్ చైర్మన్ గారికి, సభ్యులు, డెలిగేట్స్ కు రిసీవింగ్, ప్రోటోకాల్ అంశాలను జాగ్రత్తగా విధులు కేటాయించబడిన అధికారులు చేపట్టాలని సూచించారు.

# డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

తిరుపతి,కొర్లగుంట బైపాస్ రోడ్డులో ప్రజలు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 33 వ వార్డులోని స్కావెంజర్స్ కాలనీ, కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణం, రోడ్ల గుంతల పూడిక పనులను కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొర్లగుంట వద్ద డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి పనులు వేగంగా పూర్తి చేయించాలని అన్నారు. స్కావెంజర్స్ కాలనిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నగరంలో చెత్తకుప్పలు ‾ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి టీడీపిలో చేరికలు


**ఉపాధి కూలీలకు వేతనం ఇవ్వడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదంటే, - ఇక మా యొక్క ప్రతిపక్షానిదే ఉద్యమమా లేక శరణ్యమా అని భావిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు,**


## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి వెల్లడి,



ఎమ్మిగనూరు,ఏప్రిల్, 16( శ్రీ చక్ర):- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జరిగిన అన్యాయం గురించి మన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు రైతులు అయినా నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్లల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఔఖీఇఊ) కింద పనిచేసిన వేలాది మంది కూలీలు, గత మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్రంగా బాధపడుతున్నారు.ఎండలను లెక్క చేయకుండా రోజూ కూలీలు పనులకు హాజరవుతున్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు కేవలం ఈ ఉపాధి పనులపై ఆధారపడుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. కానీ వారు చేసిన పనులకు వేతనాలు మాత్రం ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదంటే, అది ఎంత దారుణమైన వైఫల్యమో ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. నందవరం,ఎమ్మిగనూరు,గొనెగండ్ల మండలాల్లో దాదాపు రూ.3 కోట్లు పైగా ఉపాధి కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. వేతనాలు లేకపోవడంతో పేదలు కుటుంబాల్ని పోషించలేని స్థితిలో జీవనం గడుపుతున్నారు.ఈ ప్రభుత్వం గర్వంతో ప్రచారాలు చేసుకుంటూ... పేదల కష్టాన్ని పూర్తిగా విస్మరించింది.ఇది కేవలం నియోజకవర్గ స్థాయి సమస్య కాదు ? ఇది రాష్ట్రవ్యాప్తంగా వందలాది గ్రామాల్లోని ఉపాధి కూలీల సమస్య. పథకాలు ఉండాలి కానీ వాటి అమలులో న్యాయం జరగాలి. వేతనాల డబ్బులు కేంద్రం నుంచి వచ్చినా సరే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు చెల్లించకపోవడం అత్యంత బాధాకరం.కాబట్టి, ప్రభుత్వం వెంటనే స్పందించి ? పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను విడుదల చేయాలని కోరారు.. లేకపోతే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాలతో, నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉపాధి కూలీలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. కూటమి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తేవడం మా బాధ్యతగా భావిస్తున్నాం.పేదల కష్టాన్ని విస్మరించిన ఈ దుష్ట కూటమి ప్రభుత్వం తన బాధ్యతను తూచా తప్పకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, తారకరాముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాగీశతీర్థుల ఆరాధన





మంత్రాలయం,ఏప్రిల్16(శ్రీచక్ర) : కర్నాటక రాష్ట్రం, నవబృందావన గడ్డపై వెలిసిన శ్రీ వాగీశతీర్థుల ఆరాధన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, వాగీశతీర్థుల ఆరాధన వేడుకలను పురస్కరించుకుని, శ్రీవాగీశతీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులు స్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు శ్రీ మూల రామ దేవతలకు వివిధ అభిషేకాలతో పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి, ముద్రదారణ చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం అర్చకులు మురళి స్వామి ద్వారపాలక ఆనంతస్వామి , తదితరులు ఉన్నారు.

### మంత్రాలయం నుండి తాగునీటిని అందించండి-ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పద్మజ వినతి

మంత్రాలయం, ఏప్రిల్ 16(శ్రీచక్ర) : మంత్రాలయం నుంచి తాగునీరు అందించాలని మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ రవీంద్ర రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజా, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ వెంకటరమణను కోరారు. బుధవారం కల్లుదేవకుంట నుంచిమూడు బొలేరో లు నాలుగు ఆటోలో ఆదోని ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం దగ్గరకు వెళ్ళారు. అయితే ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజ ను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. అయితే ఆమె సూగూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి కల్లుదేవకుంట, చిలకలడోణ గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయిస్తామన్నారు. అయితే కల్లుదేవకుంట గ్రామస్తులు సూగూరు నుంచి వచ్చే నీరు మాకొద్దు అని మాకు మంత్రాలయం నుంచే తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. అందుకు ఏఈఈ పద్మజ కల్లుదేవకుంట గ్రామస్తుల నిర్ణయం మేరకు మంత్రాలయం నుంచి తాగునీటిని సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నీరు రావడం లేదని ఎద్దుల బండ్లపై రోడ్డు పైకి వచ్చి ఆందోళనలు చేస్తే తప్పకుండా మీకు సూగూరు నుంచి నీటిని మాత్రమే సరఫరా చేయాల్సి వస్తుందని సూచించారు. ఒక వేళ ఏదైన నీటి సమస్య వస్తే రెండు రోజులు ఓపికగా ఉండి నీటిని వృథా చేయకుండా గ్రామస్తులు సమన్వయం పాటించాలని సూచించారు. అందుకు కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ రవీంద్ర రెడ్డి తో పాటు గ్రామస్తుల అంగీకారం మేరకు ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజ నీటిని సరఫరా చేసేందుకు వొప్పుకున్నాను.



## వైసీపీని వీడి టీడీపీలో భారీ చేరికలు, ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపిలో చేరిన 2 వేల మంది వైసీపీ కార్యకర్తలు,









ఎమ్మిగనూరు, ఏప్రిల్, 16( శ్రీ చక్ర):-కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో వైసీపీ పార్టీకి చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గట్టు హసీనా, గట్టు ఖాజా, తెలుగు రాముడు, సురేష్ చౌదరి మోనే శ్రీరాములు, మాల రాజేష్, మాజీ కౌన్సిలర్ లచ్చన్న, రవి, నరేష్ కదిరికోట అనిల్ కుమార్, మర మోహన్ వీరితోపాటు వారి అనుచరులు దాదాపు 2000 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలోని చేరుతున్నామని, నమ్ముకున్న వారికి న్యాయం జరగాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. వారు చేస్తున్న మంచి పనులకు తాము తోడుగా నిలిచేందుకు పార్టీలోకి చేరామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచినందుకు టిడిపి పార్టీలోకి వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిని తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి చేసిన దానికంటే మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. టిడిపిలో చేరిన వారు మరింత పార్టీ బలోపేతానికి కృషిచేసి ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి వారు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి

### సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): హోంగార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపట్టామని సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు ఆఫీసులో 8 జిల్లాల హోంగార్డు ఇంచార్జ్ పోలీసు అధికారులతో కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ గారు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమంపై తీసుకోవలసిన చర్యల గురించి ఆరా తీసి, అడిగి తెలుసుకున్నారు. అందరి ఒకే విధమైన నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన కుటుంబాల పిల్లలకు కారుణ్యనియమాకాల ఉద్యోగాలు , ఎక్స్ గ్రేషియా గురించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యంగా హోం గార్డ్స్ ఇంచార్జ్ లు మరియు ఆర్ ఐలు, హోం గార్డ్స్ అందరూ వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. హోంగార్డులు క్రమశిక్షణతో ఉండే విధంగా మరియు దుర అలవాట్లకు లోను కాకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , సత్ప్రవర్తనతో పోలీస్ శాఖ కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పెండింగ్ లేకుండా అన్ని పనులు సక్రమంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ కృష్ణ మోహన్, అడిషనల్ ఎస్పీ ఇంటెలిజెన్స్ ఆర్. రాఘవేంద్ర , హోంగార్డ్స్ డిఎస్పీలు వీ.ప్రసాద్, చిరంజీవి, భాస్కరరావు, ఆర్ ఐ జావేద్, హోం గార్డ్స్ ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, పోతలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలి:డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ



కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): జిల్లాలోనీ నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది కర్నూలు జిల్లా ను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో "ఉల్లాస్" కార్యక్రమం అమలుపై డిఆర్ఓ జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు... గత ఏడాది "ఉల్లాస్" కార్యక్రమం మొదటి స్పెల్ లో 28 వేల 872 మందికి గాను 27 వేల 200 మంది ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) కి హాజరయ్యారని అందులో 25 వేల 257 మంది సక్సెస్ అయ్యారన్నారు... అదే విధంగా ఈ ఏడాది 30, 005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అర్బన్ లో 50 శాతం రూరల్ లో 50 శాతం మందిని గుర్తించాలని వారిని గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ డిఆర్డిఎ, మెప్మా అధికారులను ఆదేశించారు..ఉల్లాస్ కార్యక్రమం కింద ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 24 వరకు 9 రోజులపాటు సర్వే మొదలుపెట్టి నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు...అనంతరం వారిని గుర్తించిన తర్వాత మే 05 వ తేది నుండి సెప్టెంబర్ 18 వరకు టీచర్లతో క్లాస్ లు నిర్వహించి సెప్టెంబర్ 21 వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. ఇందుకోసం అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించాలన్నారు. వయోజన విద్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగ న్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం వినూత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 30,005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యంను నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు తగిన సహాయ సహకారాలను అన్ని శాఖల వారు అందించాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను ఉప సంచాలకులు కె.జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, డీఆర్డీఏ ఏపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు:కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు.మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించని మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై కేసులు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నిత్యం పెరిగిపోతున్నాయని , మద్యం తాగి వాహనాల పై ఎక్కి ఇష్టానుసారంగా డ్రైవ్ చేస్తూ ప్రజల ప్రాణాల పైకి తెస్తున్నారని, వాటిని అరికట్టేందుకే ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఫిబ్రవరి నెలలో 1022 కేసులు, మార్చి నెలలో 702 కేసులు, ఏప్రిల్ 15 వ తేది వరకు 319 కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరి పై 3 వేల వరకు జరిమానా విధించారు.

## డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టిన ... కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు.



కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) : కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు ఈ రోజు డ్రంకెన్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ లో 5 మంది పట్టుబడ్డారు. వీరందరి పై కేసులు నమోదు చేసి కోర్టులో హజరు పరిచారు. కర్నూలు జెఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 10 వేల జరిమానా విధించారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 18 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. కర్నూలు జె ఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరిపై రూ. 1000 జరిమానా విధించారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా అధికారులు

మంత్రాలయం , ఏప్రిల్ 16, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన పరమేష్ నాయక్ ,గణపతి నాయక్ అనే ఇద్దరు రైతుల నాశనమైన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ నేతృత్వంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు రామకృష్ణ రావు , నంద్యాల ఆర్ఏఆర్ఎస్ అధికారి వెంకటరమణ ,సైంటిస్ట్ సుమిత్రమ్మ లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వగరూర్ గ్రామానికి చెందిన అన్వర్ భాష అనే మధ్యదళారి యుపిఎల్ కంపెనీ మొక్కజొన్న విత్తనాలు బాగా పండుతాయి అని చెప్పి రైతులకు ఇప్పించడం జరిగిందని ఆ మొక్కజొన్న విత్తనాలు వల్ల పంట పూర్తిగా నాశనం అయిందని రైతులు ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు మొక్కజొన్న పంట ను పరిశీలించడం జరిగిందన్నారు. దాదాపు రెండు నుంచి మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని , నష్టపరిహాన్ని యుపిఎల్ ద్వారా ఇప్పించాలని వ్యవసాయ అధికారులకు రైతులు విన్నవించారు.



## ఘనంగా షిరిడి సాయిబాబా జ్ఞాన మందిర వార్షికోత్సవం





కాజులూరు, ఏప్రిల్ 16(శ్రీచక్ర)హసన్ బాద గ్రామంలో శ్రీ షిర్డీ సాయి బాబా జ్ఞాన మందిరం 23 వ వార్షికోత్సవం హసన్ బాద సాయిబాబా కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబా విగ్రహ ప్రతిష్ట చేసిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు దంపతులు ఉండి వీరభద్ర శర్మ బ్రహ్మత్వంలో పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఇళ్ల వీరబాబు ఆధ్వర్యంలో సాముహిక సత్యవ్రతాలు నిర్వహించారు.భక్తుల సహకారంతో బారీ అన్న సతార్పణ జరిగింది. సాయంత్రం బాబాను మంగళ వాయిద్యాలు,భజన కార్యక్రమాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్ర రావు, పిల్లి సూర్య ప్రకాశ్, భలే బాబురావు, చక్కా తాతాజీ, చిన సోమరాజు,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామలయ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర): నగరంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ రామాలయం శతాబ్ది బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం జరిగిన శ్రీ సీతారాముల దివ్య మంగళ రథోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ తో పాటు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. నగరంలోని గడియారం హాస్పిటల్ నుంచి ప్రారంభమైన శ్రీ సీతారాముల రథోత్సవ కార్యక్రమం మేడమ్ వారి సత్రం వరకు కొనసాగింది. శ్రీ సీతారాముల దివ్య మంగళ రథోత్సవం కొనసాగిన రహదారుల్లో జైశ్రీరామ్ నినాదాలు హ్వ రెత్తాయి. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ రామాలయం శతాబ్ది బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు .ఆలయం అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారని వివరించారు. 1925వ సంవత్సరం నుంచి గత 100 సంవత్సరాలుగా శ్రీ రామాలయం లో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు .తాను కూడా తమ తాత గారి స్వగ్రామమైన తుంబలం గ్రామంలో శ్రీ రాముని ఆలయాన్ని అభివృద్ధి పరచామని చెప్పారు. ఈ ఆలయాన్ని ఐదువేల సంవత్సరాల కిందట పాండవులు నిర్మించినట్లు చరిత్ర చెబుతుందని వివరించారు .అలాంటి ఆలయం ను తాము జీర్ణోదరణ చేసి నిత్యం పూజలు జరిగేలా కృషి చేశామని చెప్పారు. ఎవరైనా తుంబలం గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ ఆలయాన్ని సందర్శించి శ్రీరాముని దర్శించుకోవచ్చు అని వివరించారు. శ్రీ రామాలయం శతాబ్ది బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మంత్రాలయం , ఏప్రిల్ 16, (శ్రీచక్ర) : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం ఎస్ఐ శివాంజుల్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కురువ పెద్దయ్య (65) గత కాలం నుంచి అప్పులతో పాటు దానికి వడ్డీలు కూడా చెల్లించకపోవడం , దీనికి తోడు కుమార్తె లు , కుమారుల వివాహాలకు చేసిన అప్పు కూడా తీర్చకపోవడంతో మనోవేదనకు గురై పక్షవాతంతో మంచనపడ్డాడు. అప్పులు మొత్తం కలిపి దాదాపు రూ. 15 లక్షల దాకా అయ్యిందని దీంతో తను పని చేయడానికి శరీరం సహకరించకపోవడంతో ఇక తన జీవించి నిరుపయోగమని భావించి అప్పుడప్పుడు తమతో ఆత్మహత్య చేసుకుంటానని చెప్పేవాడని మేము సర్ది చెప్పే వాళ్ళమని భార్య వీరనాగమ్మ తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటలకు మేము పొలం కు వెళ్లగా నా భర్త ఆయన కురువ పెద్దయ్య మరుగుదొడ్డిలో ఉన్న స్నానపు గదిలో ఉన్న యాసిడ్ బాటిల్లో సేవించి అస్మారకస్థితికి చేరుకోవడంతో కాలనీలోని యువకులు నా కుమారుడికి ఫోన్ ద్వారా తెలియజేశారని , వెంటనే ఇంటికి చేరుకున్న మేము 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము. అక్కడ వైద్యులు చికిత్స చేశారని , మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించామని అక్కడ వైద్యులు చికిత్స చేస్తున్నగా కోలుకోలేక మృతి చెందడం జరిగిందన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# కెసిఆర్ కాలేజీలో నార్కోటిక్ అవగాహనా సదస్సు








భీమవరం ఏప్రిల్ 16: శ్రీ చక్రస్థానిక ది భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ " భీమవరం ప్రెసిడెంట్ కొటికలపూడి గోవిందరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మెంటే రామ్మనోహర్ , కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ మరియు ఇతర గవర్నింగ్ బాడీ మెంబెర్స్ ఆధ్వర్యంలో నడుపబడుచున్న "కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ "కళాశాల ఆధ్వర్యంలో బుధవారం "ఎలైట్ అంటినార్కోటిక్ గ్రూప్ లా ఎన్ఫోర్స్మెంట్ " ( ఈగల్ క్లబ్ ) వారిచే నిర్వహించబడిన నార్కోటిక్ అవగాహనా సదస్సు లో కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్ డా.కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. డి. రాఘవ మరియు ఈగల్ కన్సర్న్డ్ ఆఫీసర్ సి.ఐ. డి. రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత ఎ విధంగా అడ్డదారులు తొక్కుతూ మాదక ద్రవ్యలకు బానిసలు అవుతున్నారో దాని వల్ల వచ్చే కష్టాలను నష్టాలు గూర్చి క్లుప్తంగా విశ్లేసించారు. దానికి లోనవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించారు. దీనికి ప్రతీ ఒక్కరు కట్టుబడి ఉంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ విషయం పై మాట్లాడుతూ జాయింట్ సెక్రటరీ ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ మరియు కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ మాట్లాడి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం కోసం అందరూ పాటుపడాలి అని సూచించారు. మరియు ఫార్మశీ డైరెక్టర్ డా.కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. డి. రాఘవ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు అని కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ, వైస్ ప్రిన్సిపాల్ . కె . నిర్మల, నాక్ ఇంచార్జ్ జి. ప్రవీణ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జి అడపా లోకేష్ తెలిపారు

## ఉపాధి కూలీల మరణం ఎంతో బాధాకరం...

**మొగల్తూరు హైవేలో ఉపాధి కూలీలను ఢీకొని పంట బోదెలో పడిన వాహనం ..**
**ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.....**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్..**





మొగల్తూరు/నరసాపురం: ఏప్రిల్ 16, శ్రీ చక్ర.బుధవారం ఉదయం సుమారు 8.00 గంటల సమయంలో మొగల్తూరు హైవే పక్కన నల్లవారి తోట ప్రాంతంలోని పంట బోదు పూడిక తీత పనులకు వచ్చి పని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా మినీ వ్యాన్ దూసుకువచ్చి గుద్దడంతో ఇద్దరు మహిళలు మొగల్తూరు మండలం నక్కవారిపాలెంకు చెందిన కడలి పావని (40 ), గుబ్బల గంగాదేవి (50) లు మృతి చెందగా, గుబ్బల మాణిక్యరావు (56), గుడాల సత్యనారాయణ (45) క్షతగాత్రులు అయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ హుటాహుటిన సంఘ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన అనంతరం, నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను చూసి, క్షతగాత్రులను పరామర్శించి, బాధిత కుటుంబాలను ఓదార్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, చనిపోయిన వారికి వెంటనే పోస్టార్టం పూర్తిచేసి కుటుంబ సభ్యులు అందజేయాలని ఆదేశించారు. మృతులకు, క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా పరిహారం అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంలో నరసాపురంఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి శ్రీ వేద, తహాసిల్దార్, హాస్పిటల్ సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

## రైతులు అపరాల సాగుకు ప్రాదాన్యత నివ్వాలి: వ్యవసాయ అధికారి అశోక్

కాజులూరు, ఏప్రిల్ 16(శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలోగల గ్రామాల్లో గల రైతులు అపరాల సాగుకు ప్రాదాన్యతనివ్వాలిలని మండల వ్యవసాయాధికారి వి. అశోక్ అన్నారు. బుధవారం శెలపాకలో విఏఏ ఎస్ అనూషా ఆద్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో డెల్టాలో రైతులు తొలకరి, దాళ్వా పంటల అనంతరం మూడవ పంటగా పెసరా, మినుము వంటి అపరాలు, జనుము, పిల్లిపెసరా వంటి పచ్చిరోట్ట ఎరువులు సాగుచెసేవారన్నారు. క్రమేపి పంటల సాగులో ఏర్పడ్డ కాలమార్పుడులు కారణంగా దాళ్వా సాగు ఆలస్యమై రైతులు అపరాల సాగు మానేసారన్నారు. అయితే వరితో పాటు అదనపు ఆదాయాలను తెచ్చే అపరాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం జనుము, పిల్లిపెసరా, పెసరా, మినుము వంటి అపరాల విత్తనాలను 50 శాతం రాయితీపై సరఫరా చేస్తుందన్నారు. మినుప విత్తనాలు నాలుగు కేజీల మార్కెట్ ధర 560 ఉండగా సబ్సిడీపై 280 కి. పెసర విత్తనాలు నాలుగు కేజీల మార్కెట్ ధర 520 ఉండగా సబ్సిడీపై 260 కి అందజేస్తున్నామన్నారు. గ్రామాలలోని రైతు సేవాకేంద్రాల వద్ద విత్తానాలు సిద్దంగా ఉన్నాయని రైతులు సద్వినియొగం చేసుకోవాలన్నారు. విఏఏ వనుం రమ్య పలువురు రైతులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన బిడ్డలు కలిగేందుకు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుని, క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలి .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం ఏప్రిల్ 16 శ్రీచక్రఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు సందర్భంగా బుధవారం భీమవరం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు బలంగా, ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన బావి పౌరులను అందించే బాధ్యత మీపై ఉందన్నారు. స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు వైద్యుల సూచనలు మేరకు మందులు, బలవత్తరమైన ఆహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని డెలివరీ సమయం వరకు వైద్యుల సూచన మేరకు వైద్య పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా మందులు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు బయట హోటల్స్ ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్, చాక్లెట్స్ వంటి తినుబండారాలు తినకూడదని స్పష్టం చేశారు. మీకు ఏమైనా తినాలనిపిస్తే ఇంటి వద్దనే తయారు చేసుకుని తినాలన్నారు. భావి భారత పౌరులను అందించే బాధ్యత తల్లులు పై ఉందన్నారు. ఎప్పుడైతే తల్లులు మంచి పోషకాహార తీసుకుంటారో పుట్టే పిల్లలు బలంగా పుడతారని, మెదడు పెరుగుదల చురుగ్గా ఉంటుందని, అప్పుడే తెలివైన పిల్లలు కలుగుతారన్నారు. భీమవరం శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో చక్కగా రాణించగలమన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా వైద్యాధికారులు సిబ్బంది వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు 15 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతల కార్యక్రమం నిర్వహించి, వివిధ రకాల ఫలాల కిట్ ను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ సమాచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పి ఏ సి చైర్మన్ మరియు స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.అంగన్వాడిలు తయారు చేసిన గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం పదార్థాలను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు రుచి చూశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా వైద్య శాఖ అధికారి గీతాబాయి, సిడిపివోలు, ఐసిడిఎస్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.











## గృహ నిర్మాణాలు వేగవంతం చేయించాలి. కాజులూరు ఎంపీడీవో రాంబాబు.



కాజులూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలో ఉన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజనీర్ అసిస్టెంట్లకు కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయ భవనంలో హౌసింగ్ ఏఇ శ్రీనివాస్ ,మండల పరిధిలో గల ఇంజనీర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో వివిధ దశల్లో ఉన్న గృహాలు జూన్ నెలలో జరగనున్న గృహప్రవేశాలకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసేలా కృషి చేయాలని ఇంజనీర్ అసిస్టెంట్లకు సూచించారు. అలాగే గృహాలు నిర్మించుకునే ఎస్సీ బీసీ సామాజిక వర్గాలకు 50 వేల రూపాయలు, ఎస్టి సామాజిక వర్గానికి 75 వేల రూపాయలు అదనంగా ఇవ్వడంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో నిర్మాణం కొనసాగుతున్న 86 గృహాల కుగాను లక్ష 71 వేల రూపాయలు ఆయా నిర్మాణదారులు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. 448 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, మండలానికి 181 గృహాలు టార్గెట్ కాగా 166 గృహాలు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇంజనీర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

గురువారం 17 ఏప్రిల్ 2025

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఫలితంగా భూములకు డిమాండ్ ఏర్పడింది.కొత్తవలస.. ఇది కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ డీటీసీపీ, వుడా ఆమోదిత లేఅవుట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి భూములు భవిష్యత్తులో మంచి రాబడినిచ్చే అవకాశం ఉంది.విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టే ముందు.. ఆ ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు (రోడ్లు, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు మొదలైనవి) పరిశీలించడం ముఖ్యంప్రభుత్వ విధానాలు, నగర విస్తరణ ప్రణాళికలు కూడా భూముల రేట్లపై ప్రభావం చూపుతాయి. నిపుణుల సలహా తీసుకోవడం, ప్రాపర్టీ చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా అవసరం.

## ఆ నాలుగు జిల్లాలు.. మహర్దశ

గుంటూరు, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో మెగా సిటీ మాస్టర్ ప్లాన్ చేస్తోంది. భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, విజయవాడ నగరాలతో పాటుగా మంగళగిరి, తాడేపల్లిని కలిపి మెగాసిటీగా సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లుమంత్రి నారాయణ తెలిపారు. ఈ మెగాసిటీకి అమరావతిలో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉందన్నారు.. అందుకే 5వేల ఎకరాలు అవసరం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ భూమిని పరిశీలించాలని ఆదేశించారన్నారు. మంత్రి నారాయణ రాజధాని నిర్మాణ పనులకు కావాల్సిన గ్రావెల్ కోసం అమరావతి ప్రాంతంలోని అనంతవరంలోని కొండలను పరిశీలించారు.అమరావతకి రెండో దశలో భూమిని సేకరించాలా?.. భూమిని సమీకరించాలా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ. భూమిని సేకరణ ద్వారా తీసుకుంటే రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు ఎక్కువ వస్తుందని.. అదే సమీకరణ ద్వారా అయితే రైతలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అందుకే రైతులు సమీకరణ కోరుకుంటున్నారని.. వారికి రోడ్లు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు లేఅవుట్లు వేసి, డ్రెయిన్లు కట్టాల్సి ఉంటుంది అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు హైదరాబాద్‌లో విమానాశ్రయం నిర్మించినప్పుడు భారీగా భూములు తీసుకున్న సమయంలో కూడా విమర్శలు వచ్చాయని.. ఇప్పుడు హైదరాబాద్ బెస్ట్ ఎయిర్‌పోర్టుల్లో ఒకటిగా నిలిచిందన్నారు. చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారని.. అందుకే అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంని నిర్మించాలనే ఆలోచనలు ఉన్నారన్నారు. ఇలా అమరావతిలో ఒక్కొక్కటిగా మౌలిక సదుపాయాల్ని కల్పిస్తే ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని.. అందుకే ఆ దిశగా పని చేస్తున్నామన్నారు.అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు మంత్రి నారాయణ. మూడేళ్లలోనే మాస్టర్ ప్లాన్‌తో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలోపు అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను పూర్తి చేస్తామన్నారు. అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరలో నిర్మిస్తామన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు రెండున్నరేళ్లలో.. ఐకానిక్ టవర్లు మూడేళ్లలో నిర్మిస్తామని చెప్పారు.

## కొండపై డ్రోన్ కలకలం

తిరుమల, ఏప్రిల్ 16,తిరుమల కొండలపై విమానాలు తరచూ ఎగురుతుండటం ఈ మధ్యకాలంలో సర్వ సాధారణమైంది.ఏకంగా శ్రీవారి ఆలయం సమీపంలోనే విమానాల రాకపోకలు సాగించడం భక్తుల కంటపడుతోంది.ఆనంద నిలయం పైనా ఎయిర్ క్రాఫ్ట్ ప్రయాణం భక్తులను కలవరపెడుతోంది. అయితే.. తిరుమల కొండపై విమానాలు ఎగరడం ఆగమ శాస్త్ర విరుద్ధమన్న చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. దీంతో తిరుమల హిల్స్ నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలన్న డిమాండ్ కూడా ఎప్పటినుంచో వినిపిస్తోంది. తిరుమల కొండపై ఆకాశమార్గాన విమాన విహంగం అటుంచితే ఇప్పుడు డ్రోన్ ఎగరడం సంచలనంగా మారింది. ఏడాది క్రితం మాడ వీధుల్లో డ్రోన్ ఎగరడం ఆ తర్వాత వెలుగులోకి రావడంతో టీటీడీ చర్యలు చేపట్టింది.ఇప్పుడు తాజాగా ఓ యూట్యూబర్ తిరుమలలో డ్రోన్ కెమెరా తో చిత్రీకరించడం భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. రాజస్థాన్ కు చెందిన ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయ పరిసరాల ప్రాంతాల్లో 10 నిమిషాల పాటు నింగిలో డ్రోన్ తో షూట్ చేశాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు.. యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగుర వేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అన్షుమన్ తరెజా అను ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగురవేసినట్లు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తెలిపారు.

# 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

విజయవాడ, ఏప్రిల్ 16, దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్‌లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

# చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

### ముక్కు సూటితనమే మైనస్సా

విజయవాడ, ఏప్రిల్ 16,ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసోడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మి ముందు ఉన్నారు. శ్రీలక్ష్మిపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మిని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్; అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి.పలువురు అధికారుల వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో "కవి" పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

నెల్లూరు, ఏప్రిల్ 16, మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాలయాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం . అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం స్కాం బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓన్రాఫ్టు సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని?






బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఏ రోజు ఏ బ్రాండ్ అమ్మాలనేది రాజ్ కసిరెడ్డి డిసైడ్ చేసేవారని.. తమకు ముడుపులు ఇచ్చిన కంపెనీలకి ఆర్డర్లు ఇచ్చేవారని.. ఇందుకోసం కేసుకు 150. ఇలా ప్రతినెల కమిషన్ల రూపంలో 60 కోట్ల రూపాయలు వసూలు చేసేవారని పోలీస్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వైసిపి పాలనలో నాలుగేళ్ల ఎనిమిది నెలల పాటు ఈ దందా కొనసాగిందని.. వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడేసారని రాజ్ కసిరెడ్డి పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం హైదరాబాదులో జల్లెడ పడుతోంది. ఆయన అవినీతిపరుడు అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన రాజ్ కసిరెడ్డి ఎంతవరకు స్పందించలేదు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోనే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి మద్యం స్కాం విషయంలో సంచలన ఆరోపణలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూత్రధారి అని తేల్చేశారు. ఇప్పుడు రాజ్ కసిరెడ్డి దందాలు ఒక్కొక్కటి బయటకు వెలుగులోకి వస్తుండడం గమనార్హం.

# నోరు తెస్తున్న తంటా...

హైదరాబాద్, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ నేతలు నోరు పారేసుకుంటున్నారు. వాళ్లు చేసే వ్యాఖ్యలతో పార్టీ పరువును దిగజారుస్తున్నారు. ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. రాజకీయ విమర్శలు చేయడం వరకూ ఓకే కానీ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామని చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత డ్యామేజీ చేస్తాయని చెప్పక తప్పదు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అప్పులు చేయడం మినహా ఏం చేసిందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకోవడం మినహాయించి పేద ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాంటి బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను కూలదోసేందుకు ప్రయత్నాలు చేయడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. కవిత వార్నింగ్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లోనే... గతంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి రావడానికి రెడీ గా ఉన్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి నేతలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కాక పుట్టించాయి. కట్ చేస్తే బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపునకు వెళ్లడం చూశాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజా తీర్పును అగౌరవపర్చే విధంగా ఉన్నాయి. అప్పట్లోనే అనేకమంది ఈ వ్యాఖ్యలను తప్పుపట్టారు. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు రియల్టర్లకు, వ్యాపారులకు అండగా నిలిచేటట్లు ఉన్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారని, అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి తాము ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారని కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మంట రేపుతున్నాయి. కేసీఆర్ ఆత్మగా భావించే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వంపై కుట్ర జరగుతుందనడానికి నిదర్శనమని అన్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగితే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా వ్యాఖ్యానించారు. అంటే రియల్టర్లకు, వ్యాపారులకు ప్రభుత్వభూములను అప్పగించి వారి వద్ద నుంచి డబ్బులు దండుకోవడానికి బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ జిల్లాల్లో వర్షాలుబి : పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు... దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## కోల్‌కతాతో మ్యాచ్‌లో విజృంభించిన చాహల్.. ఆర్‌జే మహ్‌వశ్ పోస్ట్ వైరల్



టీమ్‌ఇండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్ టీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అందుకు కారణం ఆయన వ్యక్తిగత జీవితమే. భార్య ధనశ్రీ వర్మతో విడాకులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్ వార్తలతో నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. ఇప్పుడు మరోసారి తన పేరు మార్మోగిపోతోంది. ఐపీఎల్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ బౌలర్ చాహల్ అద్భుతమైన ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. తన స్పిన్ మాయాజాలంతో కీలకమైన వికెట్లు తీసి పంజాబ్ జట్టును విజయతీరానికి చేర్చాడు. దీంతో చాహల్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌జే మహ్‌వశ్ పెట్టిన తాజా పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. చాహల్‌తో దిగిన సెల్ఫీ ఫొటోను తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు చేస్తూ ప్రశంసల వర్షం కురిపించింది. 'మామూలు టాలెంట్ కాదిది.. అద్భుతమైన, అసాధారణ టాలెంటెడ్ మ్యాన్. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచావు. అసంభవ్' అంటూ క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఐపీఎల్‌లో భాగంగా ముల్లనూర్ వేదికా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మంగళవారం జరిగిన మ్యాచ్ థ్రిల్లర్‌ను తలపించింది. కొండంత స్కోర్ కొడుతుందనుకున్న పంజాబ్ 15.3 ఓవర్లకే కుప్పకూలగా.. హిట్టర్లతో నిండి కోల్‌కతా ఇన్నింగ్స్ 15.1 ఓవర్లకే ఆలౌట్ అయింది. 112 పరుగుల ఛేదనలో యజ్వేంద్ర చాహల్(4-28) విజృంభించాడు. ఈ సీజన్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్న చాహల్.. కీలక సమయంలో సత్తా చాటాడు. వరుస ఓవర్లలో అతడిచ్చిన షాకులకు కోల్‌కతాకు కుదేలైంది. తన తొలి ఓవర్లోనే అతడు.. రహానేను వికెట్ల ముందు బలిగొని 55 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. మరుసటి ఓవర్లో రఘువంశీని ఔట్ చేసిన చాహల్.. 12వ ఓవర్లో ప్రమాదకర రింకూ సింగ్ (2)తో పాటు రమణ్‌దీప్‌నూ పెవిలియన్‌కు పంపడంతో వన్‌సైడ్ వార్ అనుకున్న మ్యాచ్ కాస్తా ఉత్కంఠగా మారింది. యాన్సెన్ కూడా 13వ ఓవర్లో హర్షిత్ (3)ను బౌల్డ్ చేయగా అర్ష్‌దీప్.. వైభవ్‌ను పెవిలియన్‌కు పంపడంతో కేకేఆర్ 9వ వికెట్ కోల్పోయింది. యాన్సెన్.. 16వ ఓవర్లో తొలి బంతికి రస్సెల్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ (ఎఅఅ అప్త్రజీఎజూతినీనిబ ఎతీనీజూష్ట్రం) ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది.

## పీఎస్‌ఎల్ వేస్ట్.. ఐపీఎల్ బెస్ట్.. ఆ ఆటగాడి ఆన్సర్‌కు పాక్ మీడియా షాక్!

ప్రస్తుతం ఐపీఎల్(ఇండియన్ ప్రీమియర్ లీగ్) 2025 భారత్‌లో జరుగుతుండగా.. పీఎస్‌ఎల్(పాకిస్తాన్ సూపర్ లీగ్) 2025 పాకిస్తాన్ లో జరుగుతోంది. ఐపీఎల్ ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్‌గా మారింది. అయితే పాకిస్థాన్ ఆటగాళ్లు పాకిస్తాన్ సూపర్ లీగ్‌ను తరచుగా ఐపీఎల్‌తో పోల్చుతున్నారు. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఆడుతున్న ఇంగ్లాండ్ ఆటగాడు సామ్ బిల్లింగ్స్‌ను కూడా ఇలాంటి ప్రశ్నే అడిగారు. ఆ సమయంలో ఇంగ్లాండ్ ఆటగాడు సామ్ బిల్లింగ్స్ తగిన సమాధానం ఇస్తూ పాకిస్తానీ జర్నలిస్టు నోరు మూయించాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025లో లాహోర్ ఖలందర్స్ తరపున సామ్ బిల్లింగ్స్ ఆడుతున్నాడు.




అయితే విలేకరుల సమావేశంలో ఐపీఎల్ వర్సెస్ పీఎస్‌ఎల్ గురించి అడిగినప్పుడు.. ఆశ్చర్యకరమైన సమాధానం చెప్పి పాక్ మీడియా నోరు మూయించాడు. ఎవరు ఏమి చెప్పినా తాను తన వైఖరికే కట్టుబడి ఉంటానని.. ప్రపంచంలోని ఏ ఇతర టీ20 లీగ్ కూడా ఐపీఎల్ కు సమానంగా ఉండదన్నాడు. తాను తెలివతక్కువగా ఏదైనా చెప్పాలనుకుంటున్నారా? అని బిల్లింగ్స్ అడిగాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ టోర్నమెంట్ గా ఐపీఎల్ ను విస్మరించడం కష్టమని చెప్పాడు. ఇది చాలా స్పష్టంగా ఉందని.. అనవసరంగా ఈ ప్రశ్న అడగడంలో అర్థం లేన్నాడు. ప్రపంచంలో ఏ టోర్నమెంట్ అయినా ఐపీఎల్ తర్వాతేనని సామ్ బిల్లింగ్స్ స్పష్టం చేశాడు. పీఎస్‌ఎల్ ను ఐపీఎల్ తో పోల్చలేమని చెప్పాడు. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు పాకిస్తాన్ మీడియా ముందే ఐపీఎల్ మెరుగ్గా ఉందని ప్రకటించారు. కానీ పాకిస్తాన్ జర్నలిస్టులు భారత్ ను చర్చలోకి లాగడం ద్వారా ఐపీఎల్ ను తక్కువ చేసి వార్తలను సృష్టించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ పదేపదే విఫలమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల కరాచీ కింగ్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ను ఓ పాకిస్తాన్ జర్నలిస్ట్ ఓ ప్రశ్న అడిగారు. ఐపీఎల్ లో అమ్ముడుపోకుండా పీఎస్‌ఎల్ లో ఆడినందుకు భారత ఫ్యాన్స్ నుంచి ఎంత ద్వేషం వచ్చిందని అడిగాడు. దానికి సమాధానమిస్తూ.. నేను దీని గురించి వినడం ఇదే మొదటి సారి అంటూ సమాధానమిచ్చాడు. మంగళవారం పీఎస్‌ఎల్ 2025లో భాగంగా లాహోర్ ఖలందర్స్. కరాచీ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో లాహోర్ ఖలందర్స్ 65 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన లాహోర్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. లాహోర్ ఖలందర్స్ తరపున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఫఖర్ జమాన్ 76 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా, డారిల్ మిచెల్ 75 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సామ్ బిల్లింగ్స్ 19 పరుగులు చేశాడు. 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కరాచీ కింగ్స్ 19.1 ఓవర్లలో 136 పరుగులకు ఆలౌటైంది. కరాచీ కింగ్స్ తరపున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఖుష్దిల్ షా 39 పరుగులతో భారీ స్కోరర్ గా నిలిచాడు. లాహోర్ ఖలందర్స్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, రియాద్ హుస్సేన్ తలో 3 వికెట్లు పడగొట్టారు.


## ఆటగాళ్లకు గిఫ్ట్‌లు, పార్టీలు.. రంగంలోకి బీసీసీఐ!!

ఐపీఎల్.. ఈ లీగ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈ లీగ్ వచ్చిందంటే బెట్టింగ్ మాఫియా రెచ్చిపోతుంది. ఫిక్సింగ్ ఆరోపణలు కూడా వినిపిస్తుంటాయి. అయితే తాజాగా ఐపీఎల్ 2025లో విస్తుపోయే విషయం ఒకటి బయటకు వచ్చింది. ఈ సీజన్ లో ఫిక్సింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసింది. ఇప్పటికే ఈ విషయమై బీసీసీఐ.. మెగా లీగ్ లో పాల్గొన్న 10 జట్లకు ముందస్తు హెచ్చరిక




చేసినట్లు తెలుస్తోంది. ఎవరైనా తమను సంప్రదించడానికి ప్రయత్నిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని బీసీసీఐ.. ఆయా జట్లకు సూచించింది. బీసీసీఐకి అందిన సమాచారం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త మ్యాచ్ ఫిక్సింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే అతడు అన్ని ఐపీఎల్ జట్లతో దగ్గరవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని సమాచారం అందింది. ఈ సీజన్ లో ఉన్న జట్ల ఆటగాళ్లు, ఓనర్లు, కోచింగ్ స్టాఫ్, కామెంటేటర్లకు దగ్గరవ్వడానికి తెగ ట్రై చేస్తున్నాడట. ఇప్పటికే సదరు వ్యాపారవేత్త.. కొంతమంది ఆటగాళ్లకు, కోచులను కలిసి ఖరీదైన జ్యువెలరీ, గిఫ్ట్ లు ఇచ్చినట్లు కూడా రిపోర్టులు చెబుతున్నాయి. ఫ్యాన్ అని చెప్పుకుంటూ ఆటగాళు బస చేస్తోన్న హోటల్స్ కు వెళ్లి.. ఇప్పటికే వారిని కలిశాడని, వారిని పార్టీలకు కూడా ఆహ్వానించాడని తెలిసింది. ఆటగాళ్ల కుటుంబాలను కూడా కలిసి ఖరీదైన బహుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని సమాచారం అందిందివారసుడొచ్చాడు - 46 ఏళ్ల వయసులో తండ్రైన భారత స్టార్ క్రికెటర్"వారసుడొచ్చాడు - 46 ఏళ్ల వయసులో తండ్రైన భారత స్టార్ క్రికెటర్"ఎఖఐ 2025 సోషల్ మీడియా ద్వారా కూడా.. హైదరాబాద్ వ్యాపారవేత్త క్రికెటర్లు, కోచ్‌లకు ఉన్న బంధువులను సోషల్ మీడియా ద్వారా కూడా సంప్రదించే ప్రయత్నాలు చేస్తున్నాడని రిపోర్ట్స్ లో వచ్చాయి. కాబట్టి సోషల్ మీడియాలో కూడా ఎవరైన వ్యక్తి సంప్రదిస్తే.. జాగ్రత్తగా ఉండాలని, వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని బీసీసీఐ అడ్వైస్ ఇచ్చింది. ఇలాంటి ఆన్ లైన్ కాంటాక్ట్స్ ఫిక్సింగ్‌కు దారితీసే అవకాశం ఉందని ంఆఱజ కూడా ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో అరెస్ట్ కూడా.. ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు గతంలో కూడా కలకలం రేపాయి.

## తండ్రైన మరో క్రికెటర్.. మగబిడ్డకు జన్మనిచ్చిన సాగరిక ఘాట్గే



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ జహీర్ ఖాన్ తండ్రయ్యారు. ఆయన భార్య, బాలీవుడ్ నటి సాగరిక ఘాట్గే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని జహీర్ ? సాగరిక జంట బుధవారం సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ మేరకు ఫ్యామిలీ ఫొటోను షేర్ చేశారు. బాబుకు ఫతేసిన్హ్ ఖాన్ అని పేరు కూడా పెట్టారు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు జహీర్ ? సాగరిక జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జహీర్ ఖాన్, సాగరిక ఘట్గేది ప్రేమ వివాహం. కొన్ని రోజుల డేటింగ్ అనంతరం 2017 నవంబర్‌లో వివాహం చేసుకున్నారు. అప్పటినుంచి వీరిద్దరూ ముంబయిలో ఆనందంగా జీవిస్తున్నారు. పెళ్లైన ఎనిమిదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ జంట తొలి బిడ్డకు జన్మనిచ్చింది.

## బ్యాట్ టెస్టులో దొరికిన సునీల్ నరైన్..




ముల్లాన్‌పూర్: కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్.. బ్యాట్ టెస్ట్(ఃజీబి ుఐబబి)లో దొరికిపోయాడు. పంజాబ్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో అతను బ్యాటింగ్ చేసేందుకు పిచ్‌పై వెళ్లడానికి ముందు.. బ్యాట్ టెస్ట్ చేశారు. ఆ పరీక్షలో సునిల్ నరైన్ విఫలం అయ్యాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత గవర్నింగ్ కౌన్సిల్ ఇటీవల క్రికెటర్ల బ్యాట్లను చెక్ చేస్తోంది. సైజుకు మించి వాడుతున్న బ్యాట్లను చెకింగ్ ద్వారా పట్టేస్తున్నారు. అయితే మంగళవారం బౌండరీ లైన్ వద్ద బ్యాట్ చెకింగ్ చేస్తున్నప్పుడు సునిల్ నరైన్ బ్యాట్ ఎక్కువ వెడల్పు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అతను బ్యాట్‌ను మార్చాల్సి వచ్చింది. అయితే టోర్నీలో అతను అక్రమ రీతిలో బ్యాట్‌ను వినియోగించాడా అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ముల్లాన్‌పూర్‌లో జరిగన మ్యాచ్‌లో మరో బ్యాటర్ అన్రిచ్ నోర్జా కూడా బ్యాట్ పరీక్షలో చిక్కాడు. పంజాబ్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్ చేయడానికి వెళ్లిన సమయంలో బ్యాట్ చెక్ చేశాడు. బ్యాట్ సైజ్ పరిమితి దాటినట్లు గుర్తించారు. నరైన్ తరహాలోనే అతని బ్యాట్‌ను కూడా మార్పించారు. రిజర్వ్ అంపైర్ సయ్యిద్ ఖాలిద్ .. కేకేఆర్ బ్యాటర్ల బ్యాట్లను చెకింగ్ చేశాడు. బ్యాట్ పరీక్ష జరుగుతున్న సమయంలో కేకేఆర్ యువ బ్యాటర్ ఆంగ్రిశ్ రఘువంశీ అక్కడే ఉన్నాడు. అతని బ్యాట్‌కు చేసిన టెస్టులో అతను గట్టెక్కాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం .. బ్యాట్ ఫేస్ వద్ద వెడల్పు 10.79 సెంటీమీటర్లు, బ్యాట్ బ్లేడ్ వద్ద మందం 6.7 సెంటీమీటర్లు ఉండాలి. ఇక బ్యాట్ ఎడ్జ్ వద్ద వెడల్పు 4 సెంటీమీటర్లు, అలాగే బ్యాట్ పొడుగు 96.4 సెంటీమీటర్లు ఉండాలి.

## 2028లో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్.. క్రికెట్ వేదికను ప్రకటించిన ఐసీసీ

దుబాయ్: 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ కాంపిటీషన్‌కు చెందిన ఓ వేదికను ప్రకటించారు. దక్షిణ కాలిఫోర్నియాలో ఉన్న పొమోనా సిటీలో క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు ఐసీసీ తెలిపింది. సుమారు 128 ఏళ్ల తర్వాత మళ్లీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళలు, పురుషుల విభాగాల్లో ఆరేసి జట్లు పోటీపడనున్నాయి. లాస్ ఏంజిల్స్‌కు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొమోనా సిటీలోని ఫెయిర్‌గ్రౌండ్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం క్రికెట్ వేదికను ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు ఐసీసీ చైర్మెన్ జే షా తెలిపారు. క్రికెట్ పాపులర్ క్రీడ అని, అయితే హద్దులు దాటి ఆ క్రీడను ఒలింపిక్స్‌లో పెట్టడం .. మెగా ఈవెంట్‌కు వన్నె తేనున్నట్లు జే షా వెల్లడించారు.





టీ20 క్రికెట్ కొత్త ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందన్నారు. 1900 సంవత్సరంలో చివరిసారి పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ఆడాడు. ఆ తర్వాత క్రికెట్‌కు బ్రేక్ పడింది. అయితే 2023 అక్టోబర్‌లో ముంబైలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ 141వ సెషన్‌లో క్రికెట్ గురించి నిర్ణయం తీసుకున్నారు. బేస్‌బాస్-సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్ ఆటలతో పాటు క్రికెట్‌ను లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో కొత్తగా జోడించారు. క్రికెట్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 2010, 2014, 2023 ఆసియా క్రీడలతో పాటు 2022 కామన్‌వెల్త్ క్రీడల్లో క్రికెట్‌ను టీ20 ఫార్మాట్‌లో ఆడించిన విషయం తెలిసిందే.

## అతడిది పాస్.. ఇతడిది ఫెయిల్..!

ఐపీఎల్ 2025లో క్రికెటర్లు వినియోగిస్తోన్న బ్యాట్లపై తనిఖీ జరుగుతోన్న సంగతి తెలిసిందే. గత మూడు నాలుగు మ్యాచుల నుంచి అంపైర్లు.. ప్లేయర్ల బ్యాట్లను చెక్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ముందు కూడా ఈ టెస్టులు నిర్వహించారు. అయితే ఈ మ్యాచులో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అంపైర్లు.. సునీల్ నరైన్ , నోకియా బ్యాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కానీ ఈ పరీక్షలో సునీల్ నరైన్, నోకియా బ్యాట్లు ఫెయిల్ అయ్యాయి. వారి బ్యాట్ల మందం ఎక్కువగా ఉన్నట్లు టెస్టుల్లో తేలింది. దీంతో అంపైర్లు ఆ బ్యాట్లను పక్కనపెట్టాలని సూచించారు. ఆ బ్యాట్లతో మ్యాచ్ బరిలోకి దిగేందుకు ఆడటానికి పర్మిషన్ ఇవ్వలేదు. ముందుగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్ సునీల్ నరైన్, రఘువంశీ బ్యాట్లను రిజర్వ్ అంపైర్ సయ్యద్ ఖలీద్ చెక్ చేశాడు. ఆ సమయంలో మందం ఎక్కువగా ఉండటం వల్ల సునీల్ నరైన్ బ్యాట్ పరీక్షలో విఫలమైంది. కానీ రఘువంశీ బ్యాట్ మాత్రం టెస్టుల్లో పాసైంది. దీంతో అంపైర్.. సునీల్ నరైన్‌ను మరో బ్యాట్‌తో ఆడమని సూచించాడు. ఇక మ్యాచు మధ్యలో 16వ ఓవర్లో నోకియా బ్యాటింగ్‌కు రాగా, అప్పుడు ఫీల్డ్ అంపైర్లు మోహిత్ కృష్ణదాస్, సాయిదర్శన్ కుమార్.. అతడి బ్యాటింగ్ ను పరీక్షించారు. కానీ ఇందులో నోకియా బ్యాట్ విఫలమైంది. దీంతో సబ్‌సిట్యూట్ రహ్మానుల్లా గుర్బజ్.. కొన్ని బ్యాట్లను పట్టుకొని మైదానంలోకి వచ్చాడు. అందులో నుంచి ఓ బ్యాటును ఉన్న అతడు ఎంచుకున్నాడు. కానీ దాంతో అతడు సరిగ్గా ఆడలేకపోయాడు. వచ్చీ రాగానే పెవిలియన్ చేరాడు. ఇక పాయింట్ల పట్టికలో కోల్‌కతా నైట్ రైడర్స్ విషయానికొస్తే ఆడిన ఏడు మ్యాచులు ఆడి.. నాలుగింటిలో ఓడింది. ఆరు పాయింట్లలో ఆరో స్థానంలో నిలిచింది.

# కడుపు క్యాన్సర్ ప్రారంభ సంకేతాలు, లక్షణాలు ఇవే.. నిర్లక్ష్యం చేస్తే అంతే!



కడుపు క్యాన్సర్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు, ఇది కడుపు యొక్క లైనింగ్‌లో అభివృద్ధి చెందే ఒక రకమైన క్యాన్సర్. ఇది ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణమైన క్యాన్సర్‌లలో ఒకటి . దీనిని ప్రారంభ దశలో గుర్తించినప్పుడు విజయవంతంగా చికిత్స చేయవచ్చు. దురదృష్టవశాత్తు, కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలు, లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి . అవి ఇతర, తక్కువ తీవ్రమైన పరిస్థితుల కారణంగా తప్పుగా భావించబడతాయి. కడుపు క్యాన్సర్ యొక్క సంకేతాలు , లక్షణాల గురించి తెలుసుకోవడం , వాటిలో ఏవైనా ఉంటే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం. కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలు,లక్షణాలు అజీర్ణం – గుండెల్లో మంట: కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలు, లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి , వాటిని గుర్తించడం కష్టం. వాటిల్లో అజీర్ణం, గుండెల్లో మంట అనేది కడుపు క్యాన్సర్ యొక్క సర్వసాధారణమైన ప్రారంభ సంకేతం. అజీర్ణం లేదా గుండెల్లో మంట ఎప్పటికప్పుడు అందరికీ వస్తుంది, కానీ ఇది నిరంతరంగా , మరింత తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.ఇంతకీ ఈ విష సంస్కృతి ఏమిటి?” కడుపు ఉబ్బరం– వాంతులు: కడుపు ఉబ్బినట్లు లేదా నిండుగా ఉన్నట్లు అనిపించడం కడుపు క్యాన్సర్ యొక్క మరొక ప్రారంభ సంకేతం. ఇది తినడం వల్ల లేదా తినకపోవడం వల్ల సంభవించవచ్చు. వికారం , వాంతులు కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతం కావచ్చు, ముఖ్యంగా కారణం లేకుండా సంభవిస్తే. అంతే కాకుండా ఆకలి మందగించడం లేదా తినాలనే కోరిక లేకపోవడం కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతం కావచ్చు. కారణం లేకుండా బరువు తగ్గడం కడుపు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతం కావచ్చు. . అవి ఇతర, తక్కువ తీవ్రమైన పరిస్థితుల వల్ల కూడా సంభవించవచ్చు అని గుర్తుంచుకోవడం ముఖ్యం. అయినప్పటికీ, ఈ సంకేతాలు , లక్షణాలు ఏవైనా ఉంటే, ముఖ్యంగా అవి నిరంతరంగా లేదా మరింత తీవ్రంగా ఉంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ఎన్ని నెలలకు ఒకసారి చేయవచ్చు?” కడుపు క్యాన్సర్ యొక్క తరువాతి సంకేతాలు – లక్షణాలు కడుపు క్యాన్సర్ అభివృద్ధి చెందుతున్నప్పుడు, లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. కడుపు క్యాన్సర్ యొక్క తరువాత కడుపు నొప్పి వంటికి రావొచ్చు . ముఖ్యంగా కడుపు క్యాన్సర్ అభివృద్ధి చెందుతున్నప్పుడు కడుపు నొప్పి మరింత తీవ్రమవుతుంది. ఇది స్థిరమైన నొప్పి లేదా కడుపులో మొద్దుబారిన నొప్పిగా ఉంటుంది. రక్తం వాంతులు లేదా మలం రావడం కూడా దీనికి సంకేతం కావొచ్చు. ఇది కడుపు క్యాన్సర్ యొక్క తీవ్రమైన సంకేతం , తక్షణ వైద్య సంరక్షణను కోరాలి. మింగడంలో ఇబ్బంది: కడుపు క్యాన్సర్ అన్నవాహికలోకి వ్యాపిస్తే, అది మింగడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. కామెర్లు అనేది చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం. కడుపు క్యాన్సర్ కాలేయానికి వ్యాపిస్తే అది కామెర్లకు కారణమవుతుంది. కడుపు క్యాన్సర్ శరీరానికి బలహీనత , అలసటను కలిగిస్తుంది. ఈ సంకేతాలు, లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని చూడటం చాలా ముఖ్యంఅయితే ఈ పండ్లు తినండి చాలు!” కడుపు క్యాన్సర్‌కు కారణాలు ఏమిటి? కడుపు క్యాన్సర్‌కు ఖచ్చితమైన ఆధారాలు లభించనప్పటికీ, కానీ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. వీటిలో కడుపు క్యాన్సర్ వృద్ధులలో సర్వసాధారణం, 50 సంవత్సరాల వయస్సు పైబడిన వ్యక్తులు ఎక్కువగా ప్రమాదంలో ఉన్నారు. పురుషుల కంటే మహిళల్లో కడుపు క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. కడుపు క్యాన్సర్ యొక్క కుటుంబ చరిత్ర ఉన్న వ్యక్తులు వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువ. హెలికోబాక్టర్ పైలోరి (హెచ్. పైలోరి) అనేది కడుపులో సంక్రమణను కలిగించే బ్యాక్టీరియా. హెచ్. పైలోరి సంక్రమణ కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ఉప్పు, ధూమపానం చేసిన , ఊరగాయ ఆహారాలు అధికంగా ఉండే ఆహారం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. పండ్లు ,కూరగాయలు అధికంగా ఉండే ఆహారం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ధూమపానం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. అంతే కాకుండా ఊబకాయం కూడా కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. మీకు కడుపు క్యాన్సర్ ఉందని మీ వైద్యుడు అనుమానిస్తే, వారు అనేక పరీక్షలు చేయవచ్చు. వీటిలో శారీరక పరీక్ష ఒకటి. వైద్యుడిని సంప్రదించినప్పుడు మీకు సాధారణ సమీక్షతో పాటు కడుపులో గడ్డలు లేదా ఇతర అసాధారణతలు ఉన్నాయో లేదో తనిఖీ చేస్తాడు. ఎండోస్కోపీ అనేది ఒక సన్నని, వెలిగించిన గొట్టం, దీనిని ఎండోస్కోప్ అంటారు, ఇది మీ గొంతు , కడుపులోకి చొప్పించబడుతుంది. ఇది కడుపు యొక్క లైనింగ్‌ను చూడడానికి, బయాప్సీ కోసం కణజాల నమూనాలను తీసుకోవడానికి ఎండోస్కోప్‌ను ఉపయోగించవచ్చు. బయాప్సీ: బయాప్సీ అనేది కడుపు యొక్క లైనింగ్ నుండి కణజాల నమూనాను తొలగించడం. క్యాన్సర్ కణాలు ఉన్నాయో లేదో చూడటానికి నమూనాను మైక్రోస్కోప్‌లో పరిశీలిస్తారు. వీటితో పాటు ఇమేజింగ్ పరీక్షలు, సిటి స్కాన్‌లు, ఎంఆర్ఐ స్కాన్‌లు, పిఇటి స్కాన్‌లు వంటివి మీ కడుపు , ఇతర అవయవాల చిత్రాలను సృష్టించడానికి ఉపయోగించబడతాయి. ఈ చిత్రాలు క్యాన్సర్ వ్యాప్తి చెందిందో లేదో తెలుసుకోవడానికి సహాయపడతాయి. అంతే కాకుండా రక్త పరీక్షలు సాధారణ ఆరోగ్యాన్ని తనిఖీ చేయడానికి, కడుపు క్యాన్సర్‌ను సూచించే సంకేతాల కోసం ఉపయోగించబడతాయి. కడుపు క్యాన్సర్‌కు చికిత్స ఏమిటి? కడుపు క్యాన్సర్ చికిత్స క్యాన్సర్ దశ, సాధారణ ఆరోగ్యం, ప్రాధాన్యతలతో సహా అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. కడుపు క్యాన్సర్‌కు ప్రధాన చికిత్సల ద్వారా ఈ వ్యాధిని తగ్గించడానికి సహాయపడుతుంది. కడుపు క్యాన్సర్ యొక్క ప్రధాన చికిత్స శస్త్రచికిత్స. శస్త్రచికిత్స సమయంలో, క్యాన్సర్ కణితి, చుట్టుపక్కల ఆరోగ్యకరమైన కణజాలం తొలగించబడతాయి. కొన్ని సందర్భాల్లో, కడుపు మొత్తం లేదా కొంత భాగం తొలగించవలసి ఉంటుంది. కీమోథెరపీ; కీమోథెరపీ అనేది క్యాన్సర్ కణాలను చంపడానికి మందులను ఉపయోగించే చికిత్స. శస్త్రచికిత్స తర్వాత మిగిలి ఉన్న క్యాన్సర్ కణాలను చంపడానికి లేదా శస్త్రచికిత్స సాధ్యం కానప్పుడు క్యాన్సర్‌ను కుదించడానికి కీమోథెరపీ ఉపయోగించవచ్చు. రేడియేషన్ థెరపీ కూడా చేస్తారు. ఇదిది క్యాన్సర్ కణాలను చంపడానికి అధిక–శక్తి కిరణాలను ఉపయోగించే చికిత్స. శస్త్రచికిత్స తర్వాత మిగిలి ఉన్న క్యాన్సర్ కణాలను చంపడానికి లేదా శస్త్రచికిత్స సాధ్యం కానప్పుడు క్యాన్సర్‌ను కుదించడానికి రేడియేషన్ థెరపీ ఉపయోగించవచ్చు. లక్ష్య చికిత్స అనేది క్యాన్సర్ కణాల యొక్క నిర్దిష్ట లక్షణాలను లక్ష్యంగా చేసుకునే మందులను ఉపయోగించే చికిత్స. క్యాన్సర్ పెరుగుదల , వ్యాప్తిలో పాల్గొన్న నిర్దిష్ట అణువులను లక్ష్యంగా చేసుకోవడానికి లక్ష్య చికిత్స ఉపయోగించవచ్చు. ఇమ్యునోథెరపీ అనేది క్యాన్సర్ కణాలను చంపడానికి మీ స్వంత రోగనిరోధక వ్యవస్థను ఉపయోగించే చికిత్స. క్యాన్సర్ కణాలను గుర్తించి వాటిపై దాడి చేయడానికి రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించడానికి ఇమ్యునోథెరపీ ఉపయోగించవచ్చు. కడుపు క్యాన్సర్‌ను ఎలా నివారించాలి? కడుపు క్యాన్సర్‌ను నివారించడానికి ఖచ్చితమైన మార్గం లేదు, కానీ ప్రమాదాన్ని తగ్గించడానికి చేయగలిగే అనేక పనులు ఉన్నాయి. వీటిలో పండ్లు, కూరగాయలు , తృణధాన్యాలు అధికంగా ఉండే హెల్తీ డైట్ తినడం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఉప్పు, ధూమపానం చేసిన , ఊరగాయ ఆహారాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మానుకోండి. అధిక బరువు లేదా ఊబకాయం కలిగి ఉండటం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. హెల్తీ వెయిట్ మెయింటెన్ చేయడం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ధూమపానం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ధూమపానం చేస్తే, మానేయడానికి సహాయం పొందండి. పైలోరి సంక్రమణకు చికిత్స చేయించుకోండి. హెచ్. పైలోరి సంక్రమణ ఉంటే, దానికి చికిత్స చేయించుకోవడం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటే, రెగ్యులర్ స్క్రీనింగ్ చేయించుకోవాలనే దాని గురించి మీ వైద్యుడితో మాట్లాడాలి. ఇది కడుపు క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడానికి స్క్రీనింగ్ సహాయపడుతుంది, చికిత్సను మరింత విజయవంతం చేస్తుంది. చేయవచ్చు. కడుపు క్యాన్సర్ యొక్క సంకేతాలు, లక్షణాల గురించి తెలుసుకోవడం , వాటిలో ఏవైనా ఉంటే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.

# బాన పొట్ట తగ్గాలా? అయితే ఈ పండ్లు తినండి చాలు!



ప్రస్తుతం సమాజంలో ఎక్కువమందిని ఇబ్బంది పెడుతున్న సమస్య ఊబకాయం ఒకటే కాదు బాన పొట్ట. ఇది మరింత ఇబ్బందికరంగా మారిన సమస్య. చాలామంది పొట్ట తగ్గడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు ఎన్ని వ్యాయామాలు చేసిన బెల్లీ ఫ్యాట్ తగ్గలేదని చాలా బాధపడుతూ ఉంటారు. బెల్లీ ఫ్యాట్ తగ్గించే పండ్లు అటువంటివారు బెల్లీ ఫ్యాట్ తగ్గడం కోసం సరైన డైట్ ను చేస్తే మంచిదని సలహా ఇస్తున్నారు డైటీషియన్లు. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లతో బెల్లీ ఫ్యాట్ ను కంట్రోల్ చేయవచ్చని చెబుతున్నారు. ఫైబర్ ఎక్కువగా ఉండే పండ్లు బెల్లీ ఫ్యాట్ తగ్గేందుకు ఉపయోగపడతాయని అంటున్నారు. బెర్రీలు, జామ పండ్లు స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీ వంటి పండ్లతో బెల్లీ ఫ్యాట్ ను తగ్గించవచ్చని చెబుతున్నారు వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పొట్ట తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తాయని సూచిస్తున్నారు. జామ పండు కూడా బెల్లీ ఫ్యాట్ తగ్గిస్తుంది. జామ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది . కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఫలితంగా పొట్ట తగ్గుతుంది. యాపిల్స్ ప్రతిరోజు యాపిల్ పండ్లను తినటం కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, యాపిల్ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది మన ఆకలిని తగ్గిస్తుందని అంటున్నారు. అతిగా తినడాన్ని నిరోధించి పొట్ట తగ్గేందుకు దోహదం చేస్తుందని చెబుతున్నారు. యాపిల్ పండును ప్రతిరోజు తింటే వెయిట్ తగ్గుతారని సూచిస్తున్నారు ఇంకా ద్రాక్ష పండ్ల లో కూడా మన బరువును తగ్గించి, పొట్టను తగ్గించే ఎన్నో పోషకాలు ఉంటాయి. ద్రాక్ష పండ్ల లో ఉండే పోషకాలు మన ఇన్సులిన్ స్థాయిలను కూడా తగ్గిస్తాయని, తద్వారా బరువు తగ్గుతుందని అంటున్నారు.ఇక బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడంలో నారింజ పండ్లు, బొప్పాయి ఎంతో బాగా ప ని చే స్తా య ని చెబుతున్నారు.పైనాపిల్, కివీ పండ్లు పైనాపిల్ బరువు తగ్గడానికి, పొట్ట తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. పైనాపిల్లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది కడుపు బ్లోటింగ్ ను తగ్గిస్తుంది. కివి పండ్లు కూడా పొట్ట తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిల్లో ఉండే విటమిన్ సి, ఫైబర్ పొట్ట తగ్గిస్తాయి. కనుక బెల్లీ ఫ్యాట్ తగ్గాలని భావించేవారు బరువు, బెల్లీ ఫ్యాట్ ను తగ్గించే ఈ పండ్లను తప్పకుండా ఆహారంలో భాగంగా చేసుకోండి.


# రక్తదానం ఎవరెవరు చేయకూడదు? ఎన్ని నెలలకు ఒకసారి చేయవచ్చు?



రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప మానవతావాద దృక్పథం. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి సహాయపడే ఒక అద్భుతమైన అవకాశం. ప్రతి రెండు సెకన్లకు ఒకరికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం ఆ అవసరాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు, రక్తం స్వీకరించే వ్యక్తికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు?. ఎవరెవరు దూరంగా ఉండాలి అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు: రక్తదానం చేయడం వలన దాత , గ్రహీత ఇద్దరికీ అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది ప్రాణాలను రక్షించడంలో సహాయపడుతుంది. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవం లేదా రక్తహీనత వంటి వివిధ కారణాల వల్ల రక్తం కోల్పోయిన వారికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం వారికి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడటానికి సహాయపడుతుంది. దాత ఆరోగ్యానికి మేలు చేస్తుంది: రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం చేసినప్పుడు, మీ శరీరం కొత్త రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది . గుండె జబ్బులు , క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, రక్తదానం చేసే ముందు, మీ రక్తపోటు, పల్స్, హిమోగ్లోబిన్ స్థాయిలను వైద్యులు పరీక్షిస్తారు. ఇది మీ ఆరోగ్య స్థితి గురించి మీకు తెలియజేస్తుంది . అవసరమైతే త్వరగా చికిత్స పొందడానికి సహాయపడుతుంది. సామాజిక బాధ్యత: రక్తదానం చేయడం అనేది ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వస్తే, రక్త కొరతను నివారించవచ్చు. అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించవచ్చు. రక్తదానం చేయడం వల్ల దాతకు మానసిక సంతృప్తి కలుగుతుంది. మరొకరికి సహాయం చేయడం , వారి ప్రాణాలను కాపాడటంలో భాగం కావడం వల్ల కలిగే ఆనందం చాలా గొప్పది. రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారికి తలెత్తే ముఖ్యమైన ప్రశ్నలలో ఇది ఒకటి. సాధారణంగా, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. ఎందుకంటే, మీ శరీరం రక్త కణాలను తిరిగి ఉత్పత్తి చేయడానికి , రక్తదానం చేసిన తర్వాత కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి కొంత సమయం పడుతుంది. రక్తంలోని వివిధ భాగాల పునరుత్పత్తి సమయం వేర్వేరుగా ఉంటుంది. ప్లాస్మా 24–48 గంటల్లో, ప్లేట్‌లెట్స్ కొన్ని రోజుల్లో, ఎర్ర రక్త కణాలు 56 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతాయి. అందుకే 3 నెలల విరామం సురక్షితమైనది, ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. అయితే, మీ ఆరోగ్య పరిస్థితి , వైద్యుల సలహా మేరకు ఈ సమయం మారవచ్చు. రక్తదానం చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ఎలాంటి వారు రక్తదానం చేయకూడదు? రక్తదానం చేయడం చాలా మందికి సురక్షితమైనప్పటికీ, కొంతమంది వ్యక్తులు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు, 50 కిలోల కంటే తక్కువ బరువు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఏదైనా ఇతర ఇన్ఫెక్షన్ ఉన్నవారు పూర్తిగా కోలుకునే వరకు రక్తదానం చేయకూడదు. హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, సిఫిలిస్ మరియు క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధులు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. గర్భిణీ, పాలిచ్చే తల్లులు రక్తదానం చేయకూడదు. టాటూలు లేదా పియర్సింగ్ చేయించుకున్నవారు కనీసం 6 నెలల వరకు రక్తదానం చేయకూడదు. రక్తహీనత ఉన్నవారు రక్తదానం చేయకూడదు. రక్తదానం చేయడానికి ముందు హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించుకోవడం ముఖ్యం. తీవ్రమైన గుండె సమస్యలు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. కొన్ని రకాల మందులు వాడుతున్నవారు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పడం ముఖ్యం. వంటల్లో వాడితే ఆరోగ్యానికి చిల్లులు పడినట్లేనా! రక్తదానం చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రక్తదానం చేయడానికి ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. రక్తదానం చేయడానికి ముందు బాగా నీరు త్రాగాలి. ఆరోగ్యకరమైన భోజనం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. అంతే కాకుండా మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పాలి. రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప విలువైన పని. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి , సమాజానికి సహాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం. మీరు రక్తదానం చేయడానికి అర్హులైతే, తప్పకుండా రక్తదానం చేయండి. మీ రక్తదానం ఎవరికో ఒకరికి ప్రాణదానం చేయగలదు! రక్తదానం చేయడానికి ముందు మీ దగ్గర్లోని రక్తదాన కేంద్రాన్ని సందర్శించి, మరింత సమాచారం తెలుసుకోవడం మంచిది. మీ ఆరోగ్యం ,ఇతరుల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించండి. రక్తదానంతో జీవితంలో వెలుగునింపండి.

# ఆవనూనె వాడకంపై నిషేధం.. వంటల్లో వాడితే ఆరోగ్యానికి చిల్లులు పడినట్లేనా!


భారతీయ వంటకాలలో సుగంధ ద్రవ్యాలు, నూనెలు, సాంప్రదాయ పదార్థాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇవి కేవలం రుచిని పెంచడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి. అలాంటి వాటిలో ఆవనూనె ఒకటి. ఘాటైన వాసన , రుచితో కూడిన ఈ నూనె. భారతీయ గృహాలలో విరివిగా ఉపయోగిస్తారు. వంటకాల రుచి కోసం ఈ ఆవనూనెను మనం ఆస్వాదిస్తూనే ఉన్నాము. అయితే, విచారకరమైన విషయం ఏమిటంటే, ఇది అమెరికా , అనేక ఇతర దేశాలలో నిషేధించబడింది.. ఆవనూనెపై నిషేధం వెనుక కారణం ఏమిటి? అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఈఅం) ప్రకారం, ఆవనూనెలో ఎరుసిక్ యాసిడ్ అనే కొవ్వు ఆమ్లం అధిక మొత్తంలో ఉంటుంది. ఈ ఎరుసిక్ యాసిడ్ ఆరోగ్యానికి హానికరం. ఇది జీవక్రియకు అంత మంచిది కాదు. మెదడు కణాలను దెబ్బతీస్తుంది. జ్ఞాపకశక్తి క్షీణత వంటి అనేక మానసిక రుగ్మతలతో కూడా ఎరుసిక్ యాసిడ్ ముడిపడి ఉంది. అంతేకాకుండా, ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడానికి కూడా కారణమవుతుంది. ఈ కారణాల దృష్ట్యా, అమెరికా, కెనడా , యూరప్ దేశాలు ఆవనూనె వినియోగాన్ని నిషేధించాయి. ఎరుసిక్ యాసిడ్: ఆరోగ్యానికి శత్రువా? ఎరుసిక్ యాసిడ్ అనేది మోనోఅన్‌శాచురేటెడ్ ఒమేగా–9 కొవ్వు ఆమ్లం, ఇది సాధారణంగా ఆవనూనె, రేప్‌సీడ్ నూనె, వాల్‌ఫ్లవర్ సీడ్ నూనె వంటి నూనెల్లో కనిపిస్తుంది. అధ్యయనాల ప్రకారం, అధికంగా ఎరుసిక్ యాసిడ్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. గుండె, కాలేయానికి ముప్పు: అధిక స్థాయిలో ఎరుసిక్ యాసిడ్ గుండె కండరాల కణాలలో కొవ్వు పేరుకుపోయే మైయోకార్డియల్ లిపిడోసిస్‌కు దారితీస్తుంది. ఇది ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. ఇది కాలేయ సాధారణ పనితీరును దెబ్బతీస్తుంది. శారీరక ఎదుగుదల మందగించడం: జంతువులపై చేసిన అధ్యయనాలలో, అధిక స్థాయిలో ఎరుసిక్ యాసిడ్ తీసుకోవడం వల్ల ఎదుగుదల మందగించడం , బరువు తగ్గడం వంటి సమస్యలు కనిపించాయి. ఇది మానవులలో, ముఖ్యంగా పిల్లలలో ఎదుగుదల, అభివృద్ధిపై ప్రభావం చూపుతుందనే ఆందోళనలను పెంచుతోంది. అంతే కాకుండా .. దీనిని అధిక మొత్తంలో ఎరుసిక్ యాసిడ్ తీసుకోవడం వల్ల విరేచనాలు, కడుపు నొప్పి, వికారం వంటి జీర్ణశయాంతర సమస్యలు వస్తాయి. అధ్యయనాలు అధిక స్థాయిలో ఎరుసిక్ యాసిడ్ పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని సూచిస్తున్నాయి. అయితే, మానవులలో ఈ ప్రభావాలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి మరింత పరిశోధన అవసరం. ఖచ్చితంగా నిరూపించబడనప్పటికీ, దీర్ఘకాలికంగా అధిక స్థాయిలో ఎరుసిక్ యాసిడ్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కొంత ఆందోళన ఉంది. పరిష్కార మార్గాలు ఉన్నాయా? నివేదికల ప్రకారం, ఆవనూనె వినియోగాన్ని నిషేధించిన దేశాలు భద్రతా చర్యలపై దృష్టి సారించాయి. ఆండర్సన్ ఇంటర్నేషనల్ కార్ప్ ప్రకారం, ఈ నూనెలో ఎరుసిక్ యాసిడ్ పరిమాణాన్ని తగ్గించడానికి పరిశోధన , అభివృద్ధి జరుగుతున్నాయి. కెనడియన్ పరిశోధకులు 1950లలో తక్కువ ఎరుసిక్ యాసిడ్ కలిగిన రేప్‌సీడ్ రకాన్ని అభివృద్ధి చేశారు, దానికి కెనోలా అని పేరు పెట్టారు. కెనోలా అంటే “కెనడియన్ ఆయిల్ విత్ లో యాసిడ్” యొక్క సంక్షిప్త రూపం. ఈఅం తక్కువ ఎరుసిక్ యాసిడ్ స్థాయిల కోసం ప్రత్యేకంగా ఉత్పత్తి చేయబడిన ఒక బ్రాండ్ తినదగిన ఆవ గింజల నూనెను ఆమోఇతర దుష్ప్రభావాలు ఏమిటి? ఆవనూనె ఘాటైన స్వభావం కలిగి ఉండటం వల్ల అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. అలాగే, ఆవనూనెలో గోయిట్రోజెన్లు ఉంటాయి. ఈ పదార్థాలు థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి.




# మహేష్ ఇక టెన్షన్ పడాల్సిన పనిలేదు!



: ఎస్ ఎస్ ఎంబీ 29 ప్రారంభమైతే మహేష్ వెకేషన్ల పరిస్థితి ఏంటని? సోషల్ మీడియాలో ఎన్నో కథనాలు వైరల్ అయ్యాయి. షూటింగ్ ప్రారంభమైన తర్వాత దేశం విడిచి వెళ్లే అవకాశం ఉండదని....చిత్రీకరణ పూర్తయ్యేవరకూ బాండ్ అయి పనిచేయాల్సిందేనని....మహేష్ నోట వెకేషన్ అనే మాట సినిమా రిలీజ్ తర్వాత తప్ప మధ్యలో రాదనే ప్రచారం ఓ రేంజ్ లో సాగింది. కట్ చేస్తే అవన్నీ గాలి వార్తలేనని తేలిపోయింది.ఇటీవలే మహేష్ ఎంచక్కా ఫ్యామిలీతో వెకేషన్ కి వెళ్లి మళ్లీ హైదరాబాద్ లో ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ అనంతరం రాజమౌళి షూటింగ్ కి బ్రేక్ ఇచ్చాడు. దీంతో ఆ బ్రేక్ ను మహేష్ వెకేషన్ కు వినియోగించుకున్నాడు. భార్య పిల్లలతో విదేశాలకు వెళ్లిపోయి రిలాక్స్ అయ్యాడు. దీన్ని బట్టి ఎస్ ఎస్ ఎంబీకి రాజమౌళి ఇలా బ్రేక్ ఇచ్చిన ప్రతీసారి మహేష్ ఫ్లైట్ ఎక్కేస్తాడని తెలుస్తోంది.  అయితే ఇది అన్ని వేళలా కుదరదు. అలా ఫ్లైట్ ఎక్కాలంటే ముందు రాజమౌళి అనుమతి తప్పనసరి. ఒక షెడ్యూల్ పూర్తైా మరో షెడ్యూల్ మొదలు పెట్టే ముందు అవసరం మేర రాజమౌళి వర్క్ షాప్ లు నిర్వహిస్తుంటారు. లేదా ఆ షెడ్యూల్ కి సంబంధించి ట్రైనింగ్ ఆదేశాలు కూడా జారీ చేస్తుంటారు. అలాం టప్పుడు తప్పక రాజమౌళి తో పాటే ఉండాల్సి ఉంటుంది. 'బాహుబలి', 'ఆర్ ఆర్ ఆర్' విషయంలో హీరోలు ఇలాగే పనిచేసారు. చరణ్, ప్రభాస్, ఎన్టీఆర్ టప్ గానే పనిచేయాల్సి వచ్చింది. మహేష్ పనిచేయాల్సి ఉంది. ఎస్ ఎస్ ఎంబీ 29 అడ్వెంచర్ థ్రిల్లర్ అనేది ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో సాగే చిత్రం. షూటింగ్ ప్రారంభానికి ముందే కొన్ని రకాల శిక్షణలు మహేష్ పూర్తి చేసాడు. ఏడాదిన్నర పాటు సినిమా సెట్స్ లో ఉనే ఉంటుంది. ఈనేపథ్యంలో మధ్య మధ్యలో స్పెషల్ ట్రైనింగ్ లు అంటే అక్కడే ఉండాలి. ఒకవేళ లేకపోతే గనుక ఫ్యామిలీతో వెకేషన్ కి వెళ్లిపోవచ్చు. అందులో ఎలాంటి అడ్డంకులు ఉండవు.



# మళ్లీ నటించడానికి కారణం అదే




టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. పలు ప్యాన్ ఇండియా ప్రాజెక్టులను లైన్ లో పెట్టిన తమన్ ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాల్లో నటించడానికి ఒప్పుకున్నాడు. కెరీర్ స్టార్టింగ్ లో బాయ్స్ సినిమాలో ఓ రోల్ చేసిన తమన్ ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్లకు కెమెరా ముందుకు వస్తున్నాడు.ఇన్నేళ్ల తర్వాత సినిమా ఒప్పుకోవడానికి రీజన్ ను తమన్ రీసెంట్ గా సుమతో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని వెల్లడించాడు. అదే ఇంటర్వ్యూలో మరికొన్ని ఆసక్తికర విషయాలను కూడా వెల్లడించాడు తమన్. ఈ సందర్భంగా తమన్ ను సుమ మీరు ఓ సినిమా చేస్తున్నారనే విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుందనే విషయం తెలుసా అని ప్రశ్నించింది. ఆ ప్రశ్నకు తమన్ తనదైన శైలిలో సరదాగా స్పందించాడు. ఆ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారనే కారణంతోనే ఒప్పుకున్నా. పైగా మ్యూజిక్ డైరెక్టర్ గా బాధ్యతలు కూడా నాకే ఇచ్చారు అందుకే ఆ సినిమా చేస్తున్నా అని అన్నాడు తమన్. మరి ఇదయమ్ మురళి ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందని సుమ అడగ్గా, దానికి తమన్ నేను షూటింగ్ కు వెళ్లినప్పుడు అంటూ సరదాగా ఆన్సర్ ఇచ్చాడు. మ్యూజిక్ డైరెక్టర్ గా వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమా వాయిదా పడుతూ వస్తుందని, 10 రోజుల పాటూ ఓ సీన్ షూటింగ్ లో కూడా పాల్గొన్నానని తెలిపాడు. తన పేరు ఎస్. తమన్ అని, కానీ మొదట్లో తన పేరుని ఎస్.ఎస్ తమన్ అని వేసేవాళ్లని, అలా పేరు వేసిన సినిమాలు దాదాపు 10 ఫ్లాపు అయ్యాయని, కానీ ఇప్పుడు సీన్ మారిందని, పేరు విషయంలో మొత్తం మన కంట్రోల్ లోనే ఉందని తమన్ తెలిపాడు.దే ఇంటర్వ్యూలో తన ఫస్ట్ రెమ్యూనరేషన్ గురించి కూడా తమన్ మాట్లాడాడు. తాను మొదటిగా వర్క్ చేసిన సినిమా భైరవద్వీపం అని మొదటి రోజు తనకు జీతంగా రూ.30 రూపాయలు ఇచ్చారని, మొత్తం సినిమాకు రూ.270 తీసుకున్నట్టు తమన్ వెల్లడించాడు. రూ.30 రెమ్యూనరేషన్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన తమన్ ఇప్పుడు సౌత్ లో టాప్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఓ వెలుగు వెలుగుతున్న వైనం అందరికీ ఎంతో ఆదర్శప్రాయం.

# అఖిల్ 'లెనిన్'.. రంగంలోకి స్టార్ యాక్టర్స్..

టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని అఖిల్.. ఇప్పుడు లెనిన్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. వినరో భాగ్యము విష్ణుకథ ఫేమ్ మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తుండగా.. నాగార్జున, నాగవంశీ రూపొందిస్తున్నారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు అనే ట్యాగ్ లైన్ తో రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో లెనిన్ మూవీ తెరకెక్కిస్తున్నట్లు గ్లింప్స్ ద్వారా క్లియర్ గా తెలుస్తోంది. సినిమాలో అఖిల్ రోల్ నేపథ్యం ఎవరూ ఊహించని రీతిలో ఉంటుందని సమాచారం. నుదుటన బొట్టు.. పెరిగిన గడ్డం.. దేవుడి బొమ్మతో మెడలో గొలుసు.. ఇలా అఖిల్ రోల్ సినిమాలో విభిన్నంగా ఉంటుందని అర్థమవుతోందిముఖ్యంగా అఖిల్ రోల్ .. తన కెరీర్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా క్యారెక్టరైజేషన్ తో ఉండబోతుందని టాక్ వినిపిస్తోంది. గ్లింప్స్ లో భారతంలో అర్జునుడిలా పరిచయం చేసిన తీరు.. మాస్ లుక్ లో అఖిల్ కనిపించిన విధానం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా లెనిన్ ముస్తాబవుతున్నట్లు అర్థమవుతోంది. అయితే లెనిన్ మూవీకి సంబంధించిన మరో అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సీనియర్ నటి ఈశ్వరీరావు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు శివాజీ కూడా స్పెషల్ రోల్ లో కనిపించనున్నారని సమాచారం. రీసెంట్ గా వచ్చి సూపర్ హిట్ గా నిలిచిన కోర్టు మూవీలో మంగపతిగా ఆడియన్స్ ను ఆయన ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అదే సమయంలో ఇప్పటి వరకు లెనిన్ మూవీ షూటింగ్ 30 శాతం పూర్తయిందని సమాచారం. కొత్త షెడ్యూల్ త్వరలోనే స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. శరవేగంగా షూటింగ్ ను పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఆ వెంటనే ప్రమోషన్స్ స్టార్ట్ చేసి.. గ్రాండ్ గా మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారని వినికిడి. ఇక సినిమా విషయానికొస్తే.. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. గ్లింప్స్ ద్వారా ఇప్పటికే రివీల్ అయిన విషయం తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా రూపొందుతున్న లెనిన్ కు ఎస్ ఎస్ తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలు నవీన్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.



# నాగచైతన్య 24 భారీ సెట్ లో 15రోజులు! '



'తండేల్' విజయంతో యువ సామ్రాట్ నాగచైతన్య ఫుల్ స్వింగ్లో ఉన్న సంగతి తెలిసిందే. అక్కినేని హీరోల్లో తొలి సెంచరీ నమోదు చేసిన హీరోగా చరిత్ర సృష్టించాడు. దీంతో తదుపరి సినిమా విషయంలో చైతన్య మరింత కేర్ ఫుల్ గా ఉన్నాడు. ప్రస్తుతం తన 24వ చిత్రం 'విరూపాక్ష' ఫేం కార్తీక్ దండు దర్శక త్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది.  తాజాగా కొత్త షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్ నిర్మిం చారు. ఈ షెడ్యూల్ షూటింగ్ అంతా అందులోనే చిత్రీకరణ జరుగుతుంది. హీరో, హీరోయిన్ తో పాటు ప్రధాన తారగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. సినిమాలో ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. నాగచైతన్య చాలా కొత్తగా కనిపిస్తాడని, నెవర్ బిఫోర్ లుక్స్ కొన్ని ఉంటాయని అంటున్నారు.  ఇంత వరకూ నాగచైతన్య హారర్ ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన చిత్రాలు చేయలేదు. ఈ చిత్రం ఓ మిస్టికల్ థ్రిల్లర్ గా రూపొందుతుంది. దీంతో ఈ సినిమా చైతన్యకు కొత్త అనుభూతిని పంచుతుంది. ఇప్పటి వరకూ చైతన్య అంటే కేవలం లవర్ బోయ్ ఇమేజ్ మాత్రమే ఉండేది. ఈ సినిమా తర్వాత కొత్త ఇమేజ్ యాడ్ అవుతుంది. 'విరూపాక్ష'తో కార్తీక్ దండు భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. అప్పటికే ఫ్లాప్ ల్లో ఉన్న మెగా మేనల్లుడు సాయిదుర్గ తేజ్ కి ఈ సినిమా ఊపిరి పోయేడమే కాదు..ఏకంగా 100 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. ఆ నమ్మకంతోనే నాగచైతన్య పిలిచి మరీ కార్తీక్ కి ఛాన్స్ ఇచ్చాడు. ఈసి నిమాకు 'కాంతార' ఫేం అజనీష్ లోక్ నాథ్ సంగీతం హైలైట్ గా ఉంటుందని అంచనాలున్నాయి. సినిమాకు ఆర్ ఆర్ అద్భుతంగా ఉంటుదని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# డాన్ 3లో జాక్ పాట్ కొట్టిన నటి

కియరా అద్వాణీ పెళ్లి తర్వాత బిజీయెస్ట్ కథానాయిక. కరీనా, కత్రిన, ఆలియా తరహాలోనే కియరా క్రేజీ చిత్రాల్లో నటిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజా సమాచారం మేరకు రణ్వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఫర్హాన్ అక్తర్ తెరకెక్కిస్తున్న 'డాన్ 3' లో కథానాయికగా నటించాల్సి ఉండగా, ఇప్పుడు ఆ పాత్రను కియరా కోల్పోయింది. ప్రస్తుతం వేరొక నటితో రీప్లేస్ చేసారని సమాచారం.  కొంతకాలంగా కియారా అద్వానీ స్థానంలో సరైన నటి కోసం దర్శక నిర్మాతలు వెతుకుతున్నారు. ఇప్పటికి శార్వరిని ఫైనల్ చేసారని సమాచారం. ప్రాజెక్ట్ ఆలస్యం కావడం .. కియరా ఇతర షెడ్యూళ్లతో బిజీగా ఉండటమే దీనికి కారణం. శార్వరీ నేటితరంలో రైజింగ్ స్టార్. గత ఏడాది ముంజ్యాతో బ్లాక్ బస్టర్ అందుకుంది. ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది.



మహారాజ్ , వేదా లాంటి చిత్రాలలో ఈ భామ నటించగా ఇవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ స్పై యాక్షన్ చిత్రం 'ఆల్ఫా'  భట్ ప్రధాన లీడ్ పోషిస్తుండగా, బాబీ డియోల్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నాడు. శార్వరి ఇప్పుడు డాన్ 3లో అవకాశం అందుకుంది. వరస పాన్ ఇండియా రిలీజ్ లతో ఈ బ్యూటీ దేశంలోనే క్రేజీయెస్ట్ హీరోయిన్ గా వెలిగిపోనుందని అంచనా. 2025 చివరిలో ఈ సినిమాని ప్రారంభిస్తారని సమాచారం. కాస్టింగ్ సెలక్షన్, స్క్రిప్ట్ పరంగా మెరుగులద్దడం కోసం ఫర్హాన్ చాలా సమయం తీసుకున్నారు. డాన్ 3లో షారూఖ్ స్థానంలో రణ్ వీర్ ని ఎంపిక చేయడం ఒక సంచలనం.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**